THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 123 • హైదరాబాద్ 1965 మే 11 మంగళవారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

నాల్గు రాష్ట్రాలలో వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్లు

న్యూఢిల్లీ, మే 10 ఆంధ్రప్రదేశ్ మద్రాసు మహారాష్ట్ర, పంజాబీలలో వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించిందని నేడు రాజ్యసభలో ఆహారశాఖ ఉపమంత్రి డి. ఆర్. చవ్వన్ తెలిపారు.

కేంద్రం ఇట్టి కార్పొరేషన్ల స్థాపనకు 25 శాతం పెట్టుబడి పెడుతానన్నా పంజాబ్ ప్రభుత్వం కేంద్రం పెట్టుబడి 50 శాతం ఉండాలని కోరింది. ఈ ప్రతిపాదన ప్రస్తుతం పరిశీలనలో ఉన్నది.

బంగాళాఖాతంలో తుఫాను సూచనలు

మద్రాసు, మే 10

ఆంధ్రప్రదేశ్ ఉత్తరకోస్తాలోని అన్ని రేవుల్లోను తుఫాను హెచ్చరికలు వేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను వాతావరణ మూలముగా యీ హెచ్చరికలు వేశారు.

నేటి ఉదయము బందరుకు తూర్పుగా 600 కిలోమీటర్ల దూరములో తుఫాను వాతావరణ కేంద్రీకరించబడినట్లు మీనంబాకం విమానాశ్రయ వాతావరణ కార్యాలయం వారన్నారు.

ఈ తుఫాను ఉత్తరంగాగాని, ఈశాన్యదిశగాగాని వ్యాపించవచ్చునని కూడా వీరన్నారు.

షేకబ్దుల్లా నిర్బంధానికి లోకసభలో అన్ని పక్షాల సమర్థన

'ఓటు ఇచ్చినందుకు ఎత్రిపాడు ఓటర్లకు లంచం'

శ్రీ బ్రహ్మానందరెడ్డి పక్షాన ఇవ్వబడినట్టు ట్రిబ్యునల్ ముందు పిటిషనర్ న్యాయవాది వాచన

హైదరాబాద్, మే 10

ఎర్రపాడు గ్రామంలో మాలకులానికి చెందిన ఓటర్లకు పదేసిరూపాయలు లంచంయిచ్చి శ్రీ బ్రహ్మానందరెడ్డి వోట్లు వేయించుకొన్నాడనే విషయాన్ని నియంత్రించటానికి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఎన్నికలకేసులో పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ పిన్నమనేని లింగయ్యచౌదరి ఈరోజున ఎన్నికల ట్రిబ్యునల్ ముందు తన వాదనను కొనసాగించారు.

ఈగ్రామంలో మాలకులాని చెందిన వారు ఎవుడూ కమ్మవారితోనేవుటున్నారని బ్రహ్మానందరెడ్డి శాలూకు సాక్షిచెప్పిన విషయాన్ని ఉపదారించారు.

ఎన్నికలు ఇంకోనెల, రెండునెల్లల్లో జరుగనుండగా, రెండవ రెస్పాండెంటు శ్రీ చంద్రమౌళి ఈ గ్రామంలోగల మాలకులందర్ని తాను అయనకే వోటు వేస్తామని చెప్పారని, తర్వాత బ్రహ్మానందరెడ్డివెళ్ళి ఒకసభపెట్టి మీకు ఇన్ని కావాలి పే అర్థికసహాయం కావాలంటే కాంగ్రెస్‌కే వోటుచేయుమని చెప్పారని వివరించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి వెళ్ళిపోయిన తర్వాత, ఆయనతాన్న శ్రీ వెంకటరెడ్డి ఈ గ్రామానికివచ్చి, ఆరుగురు మాలకులం పెద్దలనుపిల్చి, మాలపల్లి పాఠశాలలో వారిని కలుసుకొని వోటుకు పదిరూపాయలిస్తానని చెప్పారని శ్రీ చౌదరి అన్నారు. పోలింగురోజున విద్దు రామకృష్ణయ్యఅనే ఆతడు 40 మంది మాల వారికి పదేసిరూపాయలిచ్చి బ్రహ్మానందరెడ్డికే వోటువేయించారని అన్నారు. పైచెప్పిన ఆరుగురు మాలపెద్దల్లో ఒకరైన శ్రీ చంద్రవానుపురుత్తం ఈ విషయాన్ని తన స్టేటుమెంటులో అంగీకరించదని చెప్పారు.

బ్రహ్మానందరెడ్డి సాక్షుల్లో ఒకరైన ఎద్దుదేవయ్య తనకొడుకు, కోడలు ఎక్కడ పనిచేస్తున్నారోకూడా తెలియదనీ, తన గ్రామంలోని మాలపల్లిలో ఎవరినీ తెలియదని తనఇష్టిలో వారిని తప్పుమరెవరిని తెలియదనిచెప్పటము చాలా విచిత్రంగా ఉన్నదని వ్యాఖ్యానించారు.

బ్రహ్మానందరెడ్డి తరపున ఒక సాక్షి తానొక్కడనే

(చివరపేజీ చూడుడు)

అణు బాంబుల ఉత్పత్తి పట్ల ప్రభుత్వ వైఖరి

ప్రస్తుతానికి మార్పు లేదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

అణుబాంబులను ఉత్పత్తిచేయకూడదని ప్రభుత్వం నిర్ణయించిన విధానంలో ప్రస్తుతానికి ఎట్టి మార్పు లేదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోకసభలో అన్నారు.

ఈ విషయములో దీర్ఘకాలప్రభుత్వ విధానాన్ని గురించి తాను యెన్నడూ వొక నిర్ణయాన్ని చేయలేదని శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రశ్నకు ప్రధాని సమాధానమిచ్చారు.

అణ్వస్త్రాలప్రయోగమునుంచి అణ్వస్త్రాలు లేని దేశాలకు రక్షణ కల్పించేందుకు తగు చర్యలు తీసికోవాలని తాను ఇదివరలో అమెరికా రష్యాలకు చేసిన సూచనను మళ్ళీమళ్ళీచేయవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

భారత్ పశ్చిమ రాజ్యాల సహాయం

పరిమితులు దాటితే ప్రమాదమని మీనన్ హెచ్చరిక

భోపాల్, మే 10

ఆఫ్రికారాజ్యాలను చైనా తన వలలో వేసుకోలేదని తాను దృఢంగా చెప్పగలనని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కృష్ణమేనన్ నిన్న ఇక్కడఅన్నారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ సమాఖ్య భోపాల్ శాఖ సమావేశంలో మాట్లాడుతూ ఒకవేళ చైనా ఏ ఆఫ్రికా దేశాన్నైనా తనవలలో వేసుకొంటే, అది భారతదేశం పొరపాటు వల్లనే అయివుండవచ్చునని అన్నారు.

మాతృభూమిగా స్వతంత్రత పొందిన దేశాల సమస్యలు, భారతదేశం సమస్యలు ఒకటేకాబట్టి ఈ రాజ్యాలనుధ్యానంబంధాలు మరింత అభివృద్ధి పొందవచ్చునని, ఈ దేశాల్లో భారతదేశము పట్ల స్నేహభావము లేకపోవటమనే సమస్యేలేదని అన్నారు.

పశ్చిమరాజ్యాల సహాయంపై ఇప్పటికే చాలావరకూ ఆధారపడటం జరిగిందని, కొంతకాలం జాగ్రత్తగా వుండటం మంచిదని శ్రీ మీనన్ హెచ్చరించారు లేకపోతే మన అలీనవిధానానికి ప్రమాదము ఏర్పడుతుందన్నారు.

కాశ్మీర్ అంతటా పరిస్థితి అదుపులో ఉన్నదని శ్రీనందా ప్రకటన

కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్‌కు నందా ప్రశంస

న్యూఢిల్లీ, మే 10

షేకబ్దులా నిర్బంధం తర్వాత కాశ్మీర్‌లో పరిస్థితి పూర్తి అదుపులోనికి వచ్చిందని హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభకు నివేదించారు.

అబ్దులా నిర్బంధం తర్వాత శ్రీనగర్ పట్టణ లోని అలరు జరిగినట్టి భాగాలందు గూడా పరిస్థితి నేడు సంపూర్ణముగా ప్రశాంతంగా ఉన్నదని వీరన్నారు.

కిషన్ పట్నాయక్ ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ ప్రతిపాదనపై నందా ప్రకటన చేస్తూ శ్రీనగర్‌లోనే కాదు గుల్మార్గు పహల్‌గామ్ తదితర పట్టణాలలో గూడా పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిందని తెలిపారు.

శ్రీనగర్‌లోని కొన్ని భాగాలలోనే అబ్దుల్లా అనుయాయులు అల్లరికి దిగారు. కాశ్మీర్‌లోయయొక్క అన్ని భాగాలలో పరిస్థితులు యథాప్రకారంగానే ఉన్నాయన్నారు.

ఈలామంది యాత్రికులు విదేశీయులు భారతీయులు గూడా కాశ్మీర్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇంకా చాలామంది కాశ్మీర్‌కు విహారయాత్రలకయి వెళ్లగలరు అని హోం మంత్రి పేర్కొన్నారు. కాశ్మీర్ ముఖ్యమంత్రి జి. యం. సాదిక్ పరిస్థితి సమర్థంగా అదుపులోనికి తెచ్చినందుకు హోంమంత్రి నందా ప్రశంసించారు.

ఉదరకమండలంలో అబ్దుల్లా మిర్జా అఫీఅల్ బేగ్‌లు మున్సిపల్ హదులలో తిరుగవచ్చిని హోంమంత్రి తెలిపారు.

హోంమంత్రి ప్రకటన అనంతరం వేయబడిన అనుబంధ ప్రశ్నల సందర్భంగా యస్. యస్. ద్వివేది ఆచార్య యల్. యం. సింఘ్వి తదితర ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం తీసుకున్న చర్యను సమర్థించారు, షేకబ్దుల్లా ఆతని అనుచరుల వస్తువుల తనఖాలనీ వారి జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం మరికొంత లభించేదన్నారు.

ప్రభుత్వం షేకబ్దుల్లాపై తీసుకున్న చర్యను జనసంఘ ప్రజాసోషలిస్టుపక్షాలు అభినందించారు.

గతరెండు వారాలలోనుండి షేకబ్దుల్లా ఆతని సన్నిహిత సహచరులు మీర్జా అఫ్జల్ బేగ్ కార్యకలాపాలు ప్రమాదకరముగా మారుతున్నాయని వారి ఆటలను ఇదేవిధముగా సాగనిస్తే దేశ అంతరంగిక మరియు బాహ్యభద్రతకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున వాటిని అదుపులో పెట్టడం జరిగిందని హోంమంత్రి శ్రీ నందా తెలిపారు.

ప్రశ్న:- జయప్రకాశ్ నారాయణ అసంబద్ధమైన ప్రకటనలు చేయకుండా ప్రభుత్వం పరిమితులు విధించగలదా?

నందా:- వివిధవ్యక్తులు భిన్నమైన ప్రకటనల చేయవచ్చు అర్థమైనవాని పైనే చర్య తీసుకొనబడుతుంది.

మధులిమాయే:- ప్రభుత్వం పక్తూనిస్తాన్ ఉద్యమాన్నిరూపొందు పాకిస్తాన్ లోస్వాతంత్ర్యఉద్యమాన్ని బలపరచాలి

నందా:- మనం దూరదృష్టితో వ్యవహరించడానికి ప్రయత్నిస్తాం.

ప్రకాశ్‌వీర్ శాస్త్రి:- ప్రభుత్వం షేకబ్దుల్లా విషయమై తప్పుపై తప్పు చేస్తూ ఇప్పుడయినా యథార్థాన్నికనుగొనగలుగడం సంతోషం.

కాశ్మీర్ మంత్రిమండలి సమావేశం

శ్రీనగర్, మే 10

కాశ్మీర్ మంత్రిమండలి నేడు సమావేశమై షేకబ్దుల్లా నిర్బంధం అనంతర పరిస్థితి సమీక్షించింది. షేకబ్దుల్లా అనుయాయులు శ్రీనగర్‌లోనికొన్ని భాగాలలో లేవదీసిన అల్లరులు రెండు రోజులలోనే అణచబడటం రాష్ట్రమంతటా తిరిగి ప్రశాంతత నెలకొనడం పట్ల మంత్రిమండలి సంతృప్తినివ్యక్తం చేసింది.

గుండాలవారి నుండి శాంతిశాంతులగు పౌరుల రక్షణను ప్రభుత్వం చేసిన ఏర్పాట్లుగూడా సమీక్షించబడినవి.

అసత్య ప్రచార ఖండన

అబ్దుల్లా నిర్బంధం తర్వాత కాశ్మీర్‌లో తలెత్తిన ప్రవర్తన అణచడానికయి ఎచ్చట గూడా సైన్యం వాడబడలేదని ఈ సమీక్షలందు చాలా మంది మరణించడం వాని లేదా గాయపడటం జరిగినట్టుగా వచ్చిన వార్తలు ప్రభుత్వ ప్రతినిధులు ఖండించి వి. వి. సి. ప్రచారం చేసిన వార్తలను ఖండిస్తూ తెలిపారు.

నిన్నటి సంఘటనలందు ముగురు మాత్రమే చనిపోయారని పాకిస్తాన్ రేడియో చేసిన ప్రచారం గూడా పూర్తి అసత్యమేనని పోలీసులు ఎక్కడ గూడా కాల్పులజరుగలేదని ఇతనుపన్న చేశాడు

శ్రీనగర్‌తోసహా కాశ్మీర్‌లోయ అన్ని భాగాలలో పరిస్థితి ప్రశాంతముగా అదుపులో ఉన్నది గడచిన మూడు రోజుల్లో ఈ ప్రదర్శనల సందర్భంగా జరిపిన అరెస్టులు నూరు అని తెలుపబడినవి.

కాశ్మీర్ యుద్ధ విరమణ శ్రేణి అతిక్రమణ

న్యూఢిల్లీ, మే 10

ఏప్రిల్ మూడవ వారంలో చంబా, పూంచ్ ప్రాంతాలమధ్య పాకిస్తాన్ సైనికులు, ఆయుధాలు ధరించిన పౌరులు ఆరుసార్లు దాడులు జరిపారని, ఈదాడల్లో మెషీన్ గన్సు మోర్టార్లు, రాకెట్లు ఉపయోగించారని లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ తెలియచేశారు.

తిరిగి కాల్పులు చేసి భారతసైన్యపోలీసులు ఈ దాడులను విఫలంచేశారని యుద్ధవిరమణ శ్రేణి అతిక్రమించినట్లు సమితి పరిశీలకులకు తెలియచేశామని చెప్పారు.

లోకసభ కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడుగా శ్రీగోపాలరెడ్డి ఎన్నిక

న్యూఢిల్లీ, మే 10

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడుగా మాజీ మంత్రి శ్రీ బెజవాడ గోపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ స్థానానికి అంతకుముందు నామినేషన్ దాఖలు చేసిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తమప్రతిపాదనను ఉపసంహరించుకున్నారు.

ప్రధానమంత్రి నుండి తీసుకు అందిన ఒక టెలిఫోన్ సందేశాన్ని పురస్కరించుకొని తాము పోటీనుండి విరమించుకొనినట్లు శ్రీమతి పండిట్ పి.టి.ఐ. విలేఖరికి తెలియచేశారు.

నన్ను ఉపసంహరించుకొనవలసినదిగా మనస్ఫూర్తిగా కోరుతున్నామని ప్రధానమంత్రి అన్నారు. "మీరు వాయకులు మీఅజ్ఞ నేను సిరసావహిస్తున్నాను" అని తనసమాధానం ఇచ్చినట్టు విజయలక్ష్మి వివరించారు.

అంతకుముందే రాజ్యసభనుండి పార్టీ ఉపనాయకుడుగా సురేంద్ర మోహన్ ఘోష్ ఎన్నికైనారు.

చైనా దురాక్రమణ తత్వానికి మూలం

బొంబాయి, మే 10

గతరెండు శతాబ్దాలుగా చైనా క్రింద పేర్కొనే భూభాగాలు న్నాయో అవన్నీ న్యాయంగా తమ రాజ్యంలో భాగములని వాటిని తిరిగి ఆక్రమించుకొనాలనేదే చైనా మూలతత్వ మని పశ్చిమ జర్మనీయొక్క చైనా భాషా పండితుడు ప్రొఫెసర్ హెర్బర్ట్ ఫ్రాంకె నేడు తెలిపాడు. చైనాతోగల భారత సరిహద్దులో వివాదం ఉత్పన్నం కావడానికిగూడా ఇదే కారణమని వీరన్నారు. ఈరెండువందలేళ్లలోగా చైనా ఆక్రమణలో ఏభూభాగాలున్నా వాని కావ సంస్కృతితో నిమిత్తం లేకుండా అవి తమకు చెందాలని పెకింగ్ ప్రభుత్వము తలుస్తున్నదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం సేకరణ

జూన్-జులై నెలల్లో లక్ష్యాన్ని సాధించగలమని శ్రీ సుబ్రహ్మణ్యం ఆశాభావం

న్యూఢిల్లీ, మే 10

బియ్యంసేకరణ దాదాపు సంతృప్తికరముగానే వున్నదని, 19 5 లక్షల టన్నులబియ్యాన్ని సేకరించాలని పెట్టుకొన్న లక్ష్యాన్ని సాధించగలమనే తోస్తున్నదని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడురాజ్యసభలో అన్నారు.

బియ్యంకోసము నందేశాలలో సేకరణపై ఆధారపడగలమని గోధుమల కోసము విదేశాలదిగుమతులపై ప్రధానముగా ఆధారపడగలమని మంత్రి తెలిపారు.

రానున్న కొద్దినెలల్లో భారీగా గోధుమలుదిగుమతి చేసికోదలచామనీ, 1965 లో అంతాసాఫీగా జరిగిపోగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

బియ్యంసేకరణకు సంబంధించిన తరరకు ఏజాబు. మధ్యప్రదేశ్‌లో పరిస్థితి సంతృప్తికరముగా వున్నదని శ్రీమతి సీతాయుద్ధవీర్ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. పంజాబులో లక్ష్యానికి మించి బియ్యం సేకరణ జరిగింది. ఒరిస్సాలోకూడా లక్ష్యాన్ని సాధించగలము. ఆంధ్రప్రదేశ్‌లో రిలక్షల టన్నులబియ్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొన్నాము. ఇంతవరకు 4 లక్షలటన్నులు సేకరించారు. జూన్-జులై నెలల్లో రెండవపంట వచ్చేవాటికి మొత్తముపంటను ప్రభుత్వము సేకరించడానికి వీలవుతుంది. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో కూడా లక్ష్యాన్ని సాధించగలమని విశ్వసిస్తున్నాము" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈసడాది గోధుమపంట సంతృప్తికరంగా వున్నా ధరలుతగ్గలేదేమని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

పంజాబులో రైతుకు గిట్టుబాటయిన ధరలేదని గోలచేస్తున్నారని, ప్రభుత్వం తోక్యంచేసికొని గోధుమను కొనుగోలు చేస్తున్నామని అందువల్ల ధరకొంత పెరిగిందని మంత్రి అన్నారు.

మధ్యప్రదేశ్‌లో యీ ఏడాది గోధుమ పంట సంతృప్తికరంగా వుండవచ్చని ఆశిస్తున్నట్లు మంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

శ్రీ సురేంద్ర రెడ్డి విజయం

మహబూబాబాద్ లోకసభ ఉప ఎన్నికలలో

హైదరాబాద్, మే 10

వరంగల్ జిల్లా మహబూబాబాదు నియోజకవర్గం నుండి లోకసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సురేంద్రరెడ్డి మిగతా ముగ్గురు ప్రత్యర్థులకన్నా ఎక్కువ ఓట్ల మెజారిటీతో గెలిచారు.

పోలింగ్ వివరాలు:

ఓటర్ల సంఖ్య 4,81,394
పోలయిన ఓట్లు 2,55,242
శ్రీ ఆర్. సురేంద్రరెడ్డి (కాం) 1,61,156
శ్రీ యం. ఓంకార్ (రామక) 49819
శ్రీ కె. కన్నయ్య (ఇం) 29145
శ్రీ కె. నర్సింహారెడ్డి (ఇం) 11188
తొక్కుకురాని ఓట్లు 9994

ఇండిపెండెంటు అభ్యర్థులు తమ డిపాజిట్లను కోల్పోయినారు.

పాకిస్తాన్ దురాక్రమణ పట్ల రాష్ట్ర ముస్లిం వక్ఫ్‌బోర్డు నిరసన

హైదరాబాదు, మే 10

కచ్ సరిహద్దుపై పాకిస్తాన్ దురాక్రమణను ఖండించి దేశ రక్షణకు అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యముతో కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ముస్లిం వక్ఫ్ బోర్డు నేడు తీర్మానించింది.

ఇతర కులాలు మతాలవారితో సహకరిస్తూ రాష్ట్ర ముస్లిములు కృషి చేయడానికి సిద్ధముగా వున్నారని వీరన్నారు.

కాన్పూరు ఘటనపై శ్రీ సేక్ జఫ్ సభకు అధ్యక్షత వహించారు.

షేకబ్దుల్లా అరెస్టు "సరైన చర్య"

కాశ్మీర్ ఘటనా కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు మే 10

షేకబ్దుల్లాపై ఆ కుటుంబీకులు, కేంద్ర ప్రభుత్వము "సరైన చర్య" తీసుకొన్నదని కాశ్మీర్ ఘటనా కార్యదర్శి ఎం. ఎం. హాషిమ్ నేడొక ప్రకటనలో తెలియచేశారు.

కేంద్ర ప్రభుత్వము ఉదారముగా ఇచ్చిన అవకాశాన్ని షేకబ్దుల్లా దురుపయోగ పరచాడని ఆయన ఆగహించాలని అన్నారు.

భద్రతా మండలికి పాకిస్తాన్ లేఖ

అబద్ధాల పుట్టఇని శ్రీమతి లక్ష్మీమేనన్ వివరణ

న్యూఢిల్లీ, మే 10

కచ్ వ్యవహారముపై పాకిస్తాన్ ఏప్రిల్ 1న భద్రతామండలికి వ్రాసిన లేఖ అబద్ధాలతోను, నిరాధారమైనఆరోపణలతోను కూడివున్నదని విదేశాంగశాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ నేడులోకసభలో అన్నారు.

మునిసిపాలిటీలకు క్రొత్త అధికారాలు

ప్రభుత్వ పరిశీలనలోవున్నట్లు మంత్రి శ్రీ ఆలపాటి ప్రకటన

హైదరాబాదు, మే 10

రాష్ట్రంలోని మునిసిపాలిటీలకు ముగురు కాల్వల పనులు, మంచినీరు, విద్యుచ్ఛక్తి సప్లయికి సంబంధించిన పనులు పూర్తిగా అప్పగించే విషయము ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం చేయగలదని మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు విలేఖరులతో అన్నారు.

పౌర సౌకర్యాలను సమన్వయపద్ధతిలో సమకూర్చడానికిదానిపల్లముసిపాలిటీలకు అవకాశం లభించగలదని శ్రీ ఆలపాటి అన్నారు.

ప్రస్తుతం ఇన్నీ వివిధశాఖలకి దవున్నాయి. దీని ఫలితంగా విస్తరణ పథకాలు పరిశీలనకు వచ్చినప్పుడు మునిసిపల్ అధికారులు నిస్సహాయ స్థితిలో పుడిపోతున్నారు.

ప్రస్తుతానికి మునిసిపాలిటీల ఆదాయం యొక్కవ భాగం ఆస్తిపన్ను నుంచి లభిస్తున్నది. ఈశాఖల నన్నిటిని మునిసిపాలిటీలకు అప్పగిస్తే మునిసిపాలిటీల ఆదాయం పెరుగగలదని శ్రీ ఆలపాటి అన్నారు. అప్పుడు పౌరులకు యెక్కువ సౌకర్యాలు లభించే అవకాశముంటుందని ఆయన తెలిపారు.

ఇట్ల ప్లాట్లను అభివృద్ధి పరచి, వాటిని సరసమైన ధరలకు పౌరులకు విక్రయించేందుకు వీలుగా కోటిరూపాయల రిటాల్వింగు ఫండునుంచి మునిసిపాలిటీలకు ఆర్థికసహాయం ప్రతిపాదన వున్నట్లు మంత్రి తెలియచేశారు.

ఈపథకంలో భాగంగా టాక్సుబిడ్‌కు అనుకొని వున్న 210 ఎకరాల విస్తీర్ణంలోను యిండ్ల స్థలాలకు తగు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు

మార్కెట్ల నిర్మాణానికి కూడా మునిసిపాలిటీలకు ధనము అందుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలియచేశారు.

ఆక్టాయ్ రద్దువల్ల ఏర్పడిన కొరతను భర్తీ చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలను గురించి మంత్రిమండలి ఉపసంఘం పరిశీలిస్తున్నదని శ్రీ ఆలపాటి అన్నారు.

పంజాబ్ సరిహద్దువెంట పాక్ సేనల మోహరింపు

చండీగఢ్, మే 10

పంజాబులోని ఫిరోజ్‌పూర్ జిల్లా సరిహద్దువెంట పాకిస్తానీవాలా హెడ్ వర్కు సమీపములో దీపల్ పూర్ కాలువ పొడవునా పాకిస్తాన్ తన సైన్యాన్ని నిలిపి ఉంచినదని పంజాబ్ హోంమంత్రి దర్బారాసింగ్ నేడు తెలిపాడు.

పాకిస్తాన్ సైనికులు ఈ చోట లెంచీలు తవ్వుతున్నారట. ఈజిల్లా వెంబడికల భారత పాకిస్తాన్ సరిహద్దు భాగాలను దర్బారాసింగ్ సీనియర్ పోలీస్ అధికారులవెంట తనిఖీచేశారు. మన సరిహద్దు రక్షణకు తగు కాపలా ఉంచబడినదని మన జవాన్లు చాలా ధయిర్యగా ఉత్సాహంగా ఉన్నారని వీరు తెలిపారు.

త్రిపురా సరిహద్దులో కాల్పులు

అగర్తలా, మే 10

త్రిపురాలోని సరిహద్దు పట్టణము బెలోనియావద్ద ముహిరీనదికి గట్లను నిర్మిస్తున్న కార్మికులపై నేడు రెండో రోజు తూర్పు పాకిస్తాన్ సైనికులు కాల్పుల జరుపుతున్నారు. తూర్పు పాకిస్తాన్ రయిఫిల్స్ ఉదయము మధ్యాహ్నము రోజుకు రెండుసార్లు ఈకార్మికులపై కాల్పుల సాగిస్తున్నారు.

బెలోనియా వద్దకు ఈ దివిజనులో పశ్చిమానగల కొండల వెంటను పాకిస్తాన్ తన సైన్యాన్ని కేంద్రీకరించి ఉంచింది.

అస్సాంతూర్పుపాకిస్తాన్ సరిహద్దు

అస్సాం తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని ఖాసిజైనితయా కొండల ప్రాంతములోని దాల్కీపై నిన్నటి నుండి తూర్పుపాకిస్తాన్ రైఫిల్స్‌దళంవారు కాల్పుల సాగిస్తున్నట్టు వార్తలేమి రాలేదు. తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వము అస్సాం ప్రభుత్వానికి సెక్టర్ కమాండర్ల సమావేశాన్ని సరిహద్దుసంఘటనల చర్చించడానికయి ఏర్పరచుమని కోరింది.

రాజస్థాన్ సరిహద్దు

జైపూర్, మే 10

రాజస్థాన్‌లోని బర్మార్ జిల్లాలోనికి నేటి ఉదయము పాకిస్తాన్ సైనికులు చొచ్చుకొని రాగా రాజస్థాన్ సరిహద్దు పోలీసు 90 కిముపాల నేపు పోండి వెనక్కు తరిమివేసింది.

పాక్ విమానం చేరత వాయుపరిధి ఉల్లంఘన

న్యూఢిల్లీ, మే 10

ఏప్రిల్ 27, 29 తేదీలందు పాకిస్తాన్ విమాన మొకటి అమృతసర్ నగరంలో భారతవాయుపరిధి ఉల్లంఘించింది. ఈ ఉల్లంఘనలపై భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు అభ్యంతరాల తెలిపిందని రక్షణశాఖమంత్రి డా. డి. యస్. రాజు నేడు లోకసభలోఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిచ్చాడు.

కొత్తగూడెం హైస్కూల్ అధ్యాపకుని బర్తరఫ్

హైదరాబాద్, మే 10

కొత్తగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేసిన శ్రీ మహ్మద్ ఇస్మాయిల్‌ను ఉద్యోగంనుండి బర్తరఫ్ చేశామని ఇకముందు ప్రభుత్వ ఉద్యోగంలో పుచేయుటకు అర్హుడుకాడని ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

"గ్రామోద్యోగి"
తెలుగు మాస పత్రిక
సంవత్సర చందా రు. 5/-
గ్రామోద్యోగులు, వరిశ్రమల సమస్యలను వివరంగా తెలియజేస్తున్న పత్రిక. చందాదారులుగా చేరండి.
ఎడిటర్: పులిపాకసూర్యప్రకాశరావు, అమృత్‌లూరు p.o. గుంటూరు జిల్లా
పులిపాక సూర్యప్రకాశరావు
ఎడిటర్.

దివాన్ దేవిడి వద్ద
16-5-65 ఆదివారం
ఉ॥ 10-0 గం॥
వేలం అమ్మకం
సర్వీసుకు పనికిరాని మోటార్ కార్లు, బస్సులు, ఆటోరిక్షాలు, మోటార్ భాగములు, టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, భారీ నూనె పీపాలు, మరియు నిజామ్స్ ప్రయివేట్ ఎస్టేట్ యొక్క మోటార్ ఖానాకు చెందిన అనేక ఇతరవస్తువులు, ఫర్నీచర్, క్రాకరి, అలంకరణ వస్తువులు డ్యూరీలు, సైకిళ్ళు పంకాలు, అనేక రకాల గృహోపయోగకరమైన వస్తువులు రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు తలుపులు, కిటికీలు ఐరన్ బీమ్స్ ఇతర నిర్మాణపు సామగ్రి గలవు.
మే 15 శనివారం తనిఖి.
జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్ - ఆంధ్ర
ఫోన్: 44111.

ప్రజలు విభేదాలు విస్మరించాలి

నగరకాంగ్రెసు అధ్యక్షుడి విజ్ఞప్తి

హైదరాబాదు, మే 10

పాకిస్తాన్ వైనాదురాక్రమణలవల్ల దేశం సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న గడ్డుతరుణంలో ప్రజలు సంఘటితంగా జాతిసమైకంతమా దేశసమగ్రతను పటిష్టం చేయవలసిన ఆవశ్యకతను నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ వక్కాణించారు.

మన సరిహద్దులపై పాక్ దురాక్రమణను ఖండించేందుకు 'ఫస్టులాన్సర్'లో నిన్న సాయంత్రం జరిగిన బహిరంగసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీసత్యనారాయణ ఈ విజ్ఞప్తి చేశారు. పొరుగందరు 'హోంగార్డ్సు' దళములోచేరి అత్యవసర పరిస్థితుల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు సంసిద్ధులై వుండాలని చెప్పారు. ప్రజలు ఎలాంటిపరిస్థితినైనా ఎదుర్కొనేందుకు గుండెనిబ్బరముతో వుండాలని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా హైద్రాబాద్ నగరవాసులు దేశసమైక్యతను సంరక్షించడానికిముందంజవేసి భారతదేశంలో ఆదర్శపౌరులుగా వుండాలని కోరారు.

ఈ సందర్భంలో శ్రీమతి సలీమ్ అష్రఫ్, శ్రీ రహమత్ అలీ, మౌలానా అబుయూసుఫ్, క్యాప్టెన్ అన్సారీ కూడా ప్రసంగించారు.

యువకులకు నాథ్‌పాయ్ విజ్ఞప్తి

దేశరక్షణకు సమీకృతం కావాలని

బొంబాయి, మే 10

పాకిస్తాన్ దురాక్రమణను తిప్పికొట్టడానికి యువకులు సమీకృతము కావాలని లోకసభ సభ్యులు శ్రీ నాథ్‌పాయ్ నేడిక్కడ చెప్పినారు.

శివాజీపార్కులో ప్రజాసోషలిస్టు పార్టీ ఏర్పరచిన ఒక బహిరంగసభలో శ్రీ పాయ్ ప్రసంగిస్తూ, పాకిస్తాన్ దురాక్రమణ విషయంలో, శాస్త్రి ప్రభుత్వము అవలంబించిన వైఖరి బలహీనముగా, పొరపాటుగా, అసంగతంగా వుందని విమర్శించారు.

దేశరక్షణను పటిష్టంచేయాల్సిన సమయము ఆసన్నమైందని ఆయన అన్నారు.

పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. జి. గోరే అధ్యక్షత వహించారు.

అంతకుముందు 'పాకిస్తాన్ సవెనక్కు తరిమికొట్టండి' అనే కార్యక్రమంలో భాగంగా ఒకఊరేగింపు జరిగింది.

ప్రధానితో కాశ్మీర్ గవర్నర్ భేటీ

న్యూఢిల్లీ, మే 10

జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ డా॥ కరణ్‌సింగ్ నిన్న ఇక్కడ దేశీయాంగ మంత్రి శ్రీ జి.ఎల్. నందాను, సమాచార ప్రసారశాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధీని కలిశారు.

డా॥ కరణ్‌సింగ్ సాయంత్రము శ్రీనగరుకు ప్రయాణమై వెళ్ళారు.

చాంద్ర విశ్వావసు సం॥
వైశాఖ శుద్ధ ఏకాదశి సా 6-11
ఉత్తర-ఫల్గుని రా 7-32
రా వ 3-54 మొ; 5-30 వరకు
మత్రయ ఏకాదశి
[శాలివాహనశకము 21-2-1887]
మంగళవారము
11-5-1965

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
11-5-1965
మంగళ వారము

దేశద్రోహానికి తగిన శిక్ష

—o—

మక్కా నుండి తిరిగివచ్చిన మరుక్షణంలోనే షేఖ్ అబ్దుల్లాను భారత ప్రభుత్వము నిర్బంధించడము యెవరికిని ఆశ్చర్యాన్ని కలిగించగూడదు; మనకు శత్రువుయిన కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్‌ల సంపూర్ణ సహకారముతో రెండు నెలలపాటు విదేశాలలో తీవ్రముగా భారత వ్యతిరేక ప్రచారము కావించిన దేశద్రోహి షేఖ్ అబ్దుల్లాకు మన దేశములో నిర్బంధముతప్ప యింకొక రకమైన సన్మానము లభించజాలదు హజ్ యాత్ర పేరుమీద వివిధ దేశాలకువెళ్ళి భారత వ్యతిరేక ప్రచారము కావించిన షేఖ్ అబ్దుల్లాను, ఆయన అనుయాయి మిర్జా అఫ్జల్ బేగ్‌ను భారత ప్రభుత్వము మదరాసు రాష్ట్రములోని ఊటీలో నిర్బంధించినది. భారత ప్రభుత్వము విధించిన ఆంక్షల ప్రకారము షేఖ్ అబ్దుల్లా, మిర్జా అఫ్జల్ బేగ్ ఊటీ మ్యునిసిపల్ హద్దులనుదాటి బయటికి పోవడానికి వీలులేదు; అంతేకాక నీలగిరి జిల్లా కలెక్టర్ నుండి వాతమూలకమైన అనుమతి తీసుకొనకుండా షేఖ్ అబ్దుల్లా, మిర్జా అఫ్జల్ బేగ్‌లు ఊటీలో యెవరితోను యేవిధమైన సంబంధాలు పెట్టుకొనరాదు; యెవరితోను యేవిధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపరాదు; యెవరితోను మాట్లాడరాదు. బేగం షేఖ్ అబ్దుల్లా జమ్మూ కాశ్మీరు రాష్ట్రములో ప్రవేశించరాదని గూడ భారత ప్రభుత్వము ఆంక్ష విధించినది.

గడచిన ఒక సంవత్సరములో ప్రత్యేకించి విదేశాలలో పర్యటించిన యీ రెండు నెలలలో షేఖ్ అబ్దుల్లా చేసిన దేశద్రోహాన్ని దృష్టిలోనికి తీసుకొన్నప్పుడు భారత ప్రభుత్వము షేఖ్ అబ్దుల్లాకు చాల మెత్తని శిక్ష విధించినదని చెప్పకతప్పదు; షేఖ్ అబ్దుల్లానంటి దేశద్రోహికి విశ్వాసఘాతుకునికి ఊటీ ప్రవాసము నిజానికి ఒక శిక్షకాదు. మంటలుమండెడి బెజవాడవంటి ప్రాంతములో షేఖ్ అబ్దుల్లాను నిర్బంధించితే భారత ప్రజలకు కొంత సంతృప్తికలిగి ఉండెడిది. షేఖ్ అబ్దుల్లా చేతులు కలిపి కమ్యూనిస్టు చైనాలోకాని, పాకిస్తాన్‌లోకాని ఆదేశాల పాలకులకు నచ్చని వ్యక్తులకు యెటువంటి శిక్షలు లభించగలవో అందరికిని తెలిసినదే. సాగరిక సౌంపదాయాలమీద, ప్రజాస్వామిక సూత్రాలమీద మనకున్న గౌరవాన్ని పాటించి భారత ప్రభుత్వము దేశద్రోహి షేఖ్ అబ్దుల్లాకు చాల మెత్తని శిక్షను విధించినది. మొట్టమొదటి తరగతికి చెందిన దేశద్రోహికి కనీసము యీ మాత్రమైనా శిక్షను విధించినందుకు, గట్టి చర్యను, వివేకవంతమైన నిర్ణయాన్ని తీసుకొన్నందుకు భారత ప్రభుత్వాన్ని విశేషించి దేశ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ నందాను మేము గాఢంగా అభినందించుచున్నాము.

ప్రమాదమని తెలిసి గూడ (కాల్‌క్యులేటెడ్ రిస్క్)షేఖ్ అబ్దుల్లాను విడిచిపెట్టుతున్నామని ఒక సంవత్సరము క్రిందట భారత ప్రభుత్వము ప్రకటించినది; మన విశ్వాసానికి అనుగుణంగా షేఖ్ అబ్దుల్లా ప్రవర్తించగలడని భారత నాయకులు ఆశించినారు. కాని షేఖ్ అబ్దుల్లా మన విశ్వాసానికి అనుగుణంగా ప్రవర్తించలేదు; అంతేకాక అతనిని నిర్బంధమునుండి విడిచిపెట్టడము చాల ప్రమాదకరమని రెండవసారి స్పష్టమయినది. షేఖుఅబ్దుల్లా కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్‌ల ఏజంట్ అన్న విషయములో యెంత మాత్రము సందేహము ఉండగూడదు; కాశ్మీరులో పాకిస్తాన్ చేసిన దురాక్రమణను గాని, లఢక్‌లో కమ్యూనిస్టు చైనా చేసిన దురాక్రమణనుగాని యింతవరకు అతను ఖండించలేదు. షేఖుఅబ్దుల్లాను ఊటీలో నిర్బంధించడముతోనే కార్యక్రమము పూర్తికాలేదు. కాశ్మీరులోని మతోన్మాదులు, క్లైమాక్స్ ఫ్రంటువంటి సంస్థలు అరాజకత్వాన్ని సృష్టించడానికి ప్రయత్నించుచున్నవి; యీ దేశద్రోహి శక్తులకు చైనా, పాకిస్తాన్‌ల సహాయ సానుభూతులు లభ్యము కాగలవు; యీ విచ్ఛిన్నకర శక్తులను అణచిపెట్టడానికి భారత ప్రభుత్వము అవసరమైన చర్యలన్నింటిని వెంటనే తీసుకొనవలసి యుండును. భారత రక్షణ నిబంధనల ప్రకారము, దేశరక్షణ, శాంతిభద్రతలకు భంగము కలుగకుండా, దేశద్రోహి షేఖుఅబ్దుల్లాను అతని అనుయాయి నిని ఊటీ పరిమితులలో కట్టుదిట్టంగా నిర్బంధించినందుకు భారత ప్రభుత్వాన్ని మరొకసారి ప్రశంసించుచున్నాము.

వైద్యులనిర్లక్ష్యంవల్లరోగి దుర్మరణం: కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రి దుస్థితి

హైదరాబాద్, మే 10

కరీంనగరం ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం వైద్యుల నిర్లక్ష్యంవల్ల శ్రీ భూమారెడ్డి అనుపేర రోగి ఈనెల 9 తేదీన దుర్మరణానికి గురియయినారని "నేత ప్రింటింగు ప్రెస్" మేనేజర్ శ్రీ బి. నర్సిములు నేడొక ప్రకటనలో తెలియజేశారు.

సివిల్ సర్జన్ నుండి మొదలుకొని ఆస్పత్రిలోని వైద్యులంతా ఠాటముగా లంచాలు పుచ్చుకుంటున్నారనీ తమకు డబ్బు చెల్లించని వారిని వారు శత్రువుగా చూడటంలేదని శ్రీ నర్సిములు తమ ప్రకటనలో ఆరోపించారు.

శ్రీ భూమారెడ్డిని ఈనెలరెండవతేదీన ఆస్పత్రినుండి పంపించారనీ. అతడు ఆస్పత్రి ప్రాంగణం నుండి బైటకు నాలుగు గజాలు వెళ్ళే సరికేర్ కుంకక్కుకొని చచ్చిపోయారనీ, విచారించగా ఆసమయంలో డ్యూటీలో ఉండవలసిన వైద్యుడు ఇంటివద్దనే ఉన్నట్టు తెలిసినదనీ ఆస్పత్రి సిబ్బంది అతని ఇంటికి వెళ్ళి తెలిపిన 4 గంటల అనంతరం అతను బైటకువచ్చి "మృతి" ధృవపరిచే కాయితం ఇచ్చారని శ్రీ నర్సిములు తమ ప్రకటనలో స్పష్టముగా పేర్కొంటూ ప్రభుత్వం ఈ విషయంలో దర్యాప్తు జరుపాలని విజ్ఞప్తి చేశారు.

త్వరలోనే పదవినుండి విరమించనున్న ఒక వైద్యుని కరీంనగర్ ఆస్పత్రి సివిల్ సర్జన్‌గా నియమించిననాటి నుండి అవినీతి లంచగొండితనం పెరిగిపోయినదనీ, అతడు త్వరలోనేఉద్యోగ విరమణ చేయనున్నందున ధన సంపాదనలో పడి విచక్షణతగా లంచాలు పుచ్చుకుంటున్నారని ఈ ప్రకటనలో ఆరోపణ జరిగింది.

ఐక్యమలేసియా నిర్మాణానికి సంయుక్త కృషి

సింగపూర్, మే 10

ఐక్యమలేసియా నిర్మాణానికి సంయుక్త కృషి చేయాలని మలేసియాలోని ఐదు రాజకీయ పక్షాలు నేడు ప్రకటించాయి. ప్రభుత్వ పక్షమైన సింగపూరు పీపుల్సు యాక్షన్ పార్టీ, మలయాలోని రెండు ప్రతిపక్షాలు, సబా, సారవాక్‌లలోని రెండు ప్రతిపక్షాలు యీ నిర్ణయం చేశాయి.

మలయాలోని పీపుల్సు ప్రోగెసివ్ పార్టీ, యునైటెడ్ డెమోక్రాటిక్ పార్టీలు స్థానికంగా కొన్ని నగరాలలో పలుకుబడి కలిగిన చిన్న సంస్థలు. సారవాక్ యునైటెడ్ పీపుల్స్ పార్టీకి లోక్సియోలో విశేష పలుకుబడి వున్నది. ఐదవ పక్షమైన మాబాండొకు ప్రస్తుతం అంతగా బలంలేదు.

పాక్ అనుకూలురు అలరి: కాశ్మీర్ యం.ఏ.లఖడన

అబ్దుల్లాపై ప్రభుత్వచర్య ఉచితమైనదని సంయుక్త పత్రికటనలో వివరణ

శ్రీనగర్, మే 10

అబ్దుల్లా, అఫ్జల్ బేగ్‌లపై ఆంక్షలు విధించడం దేశభద్రతదృష్ట్యా సకాలంలో గయికొనిన సమయోచిత చర్యయని ఆమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన నలుగురు పార్లమెంటుసభ్యులు నిన్న యిక్కడొక సంయుక్త ప్రకటనలో స్పష్టీకరించారు.

అబ్దుల్లా, అఫ్జల్ బేగ్‌లపై ఆంక్షలకు సంబంధించి అనే పాతుతో కాశ్మీర్ రాష్ట్రములోని పాక్ ఆనుకూల వర్గం ప్రజలలో ఉద్రేకాన్ని రేకెత్తించి, అల్లరిచర్యలు పురిగొల్పాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవని పార్లమెంటు సభ్యులు డా॥ పి. శ్రీనివాసన్ మలక్కం, యస్. కె. పరమశివం, రాజారాం సంతకాలు చేసిన ఈ ప్రకటనలో స్పష్టంచేశారు.

అరాచక శక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రజానుమోదం మత్స్యపెట్టజాలక పోవడం తాము గమనించినట్టు యిక్కడికి వర్తమానకు వచ్చిన ఈ సభ్యులు పేర్కొన్నారు.

విన్నటి సంఘటనలను ప్రస్తావించి, ఏదో కొద్దిమంది అల్లరి మూకలు జరిపిన దుశ్చర్యలను పోలీసులు సునాయాసముగా అదుపులో పెట్టగలిగారనీ పరిస్థితి చాలా ప్రశాంతంగా ఉన్నదనీ, కాశ్మీర్ పర్యాటకులు ఇక్కడేదో అల్లర్లు జరుగుతున్నట్టు భయపడనవసరం లేదనీ ఈ పార్లమెంటు సభ్యులు తమ ప్రకటనలో వివరించారు.

అబ్దుల్లాపై చర్య శ్రీ వినోబా సమర్థన

వార్ధాగాంధీ మే 9

దేశము లోపల శాంతిభద్రతలు, దేశసరిహద్దుల రక్షణ చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నందున, అబ్దుల్లా, అఫ్జల్ బేగ్‌లపై ఆంక్షలు విధించినందుకు తాము కేంద్రప్రభుత్వాన్ని నిందించ జాలమని ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడ పత్రికటించారు.

"మతాభిరివేశంతోహజ్ యాత్రకు వెళ్ళి అబ్దుల్లా చేసినట్టు చేస్తే నేరయి అతని స్థానంలోనే ఉండేవాడ"నని అడుపల ప్రభుత్వం గయికొనిన చర్య ఉచితమైనదని, గౌపురిలో సర్వసేవా సంఘ కార్యకర్తల సమ్మేళనంలో ప్రసంగిస్తూ ఆచార్య అన్నారు.

విదేశాలలోఉండగా అబ్దుల్లా కార్యకలాపాలగురించి ప్రభుత్వం చెప్పినటువంటి వివరాలూ, అతని నిర్బంధం సముచితమయినదని సమర్థించేదిగా లేదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ వాపోయారు.

ఢిల్లీకిరాగానే, అబ్దుల్లా, బేగ్‌లపై ఆంక్షలు విధిస్తూ ఉదకమండలంపుతూ ప్రభుత్వం గయికొనిన చర్యపై వ్యాఖ్యానిస్తూ శ్రీ జయప్రకాశ్ నిన్న ఒక పత్రికటన చేశారు.

ఈవార్త తమకు చాలా విచారం కలిగించినదనీ, పాస్‌పోర్టు రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాగానే తమపై ఆరోపణలన్నింటికీ సంజాయిషీ యిచ్చుకొనేందుకు సంసిద్ధపడి భారతదేశానికి తిరిగి రావడమే అబ్దుల్లా వైఖరి స్పష్టంచేస్తున్నదని సర్వోదయ నాయకుడు వివరించారు.

కచ్ వివాదంపై రష్యా వైఖరి

భారతరాయబారి శ్రీ కౌల్‌కు వెల్లడి

మాస్కో, మే 10

కచ్ భూభాగం నుంచి పాకిస్తాన్ వైదొలగి శాంతియుత పరిష్కారానికి పాకిస్తాన్ అవకాశం కల్పించగలదనే ఆశాభావాన్ని సోవియట్ నాయకులు వ్యక్తంచేసినట్లు తెలుస్తున్నది.

నాజీ జర్మనీపై విజయం యొక్క 28 వ వార్షికోత్సవ సందర్భముగా క్రెమ్లిన్‌లో విందు జరిగిన సందర్భములో సోవియట్ నాయకులు ఈ అభిప్రాయాన్ని మన రాయబారి శ్రీ కౌల్ వద్ద వ్యక్తంచేశారని తలంచబడుతున్నది.

శ్రీ కౌల్ సోవియట్ అగ్రనాయకులయిన బ్రెజ్‌నేవ్, కోసిగిన్, సుస్లోవ్, గ్రోమికో, మెలెవిన్ తదితరులతో ఒకఅరగంటసేపుఇష్టాగోష్ఠిజరుపుతుండటంచాలమంది చూచారు. నిన్న సరిహద్దు సమస్యపై టాస్ ప్రకటన, శ్రీ శాస్త్రి మాస్కోపర్యటన గురించి మాట్లాడినట్లు వార్త.

శ్రీ శాస్త్రి రాకకోసం సోవియట్ నాయకులు ఆతృతతో ఎదురు చూస్తున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ నాయకులే మొదటదాడి ప్రారంభించి మూడు స్థానాలను ఆక్రమించినట్లు సోవియట్ నాయకులుఅంగీకరించిన తెలుస్తున్నది.

శాస్త్రి ప్రభుత్వం ఈ విషయంలో చూపిస్తున్న ఓర్మిని, ప్రశాంతతను సోవియట్ నాయకులు ప్రశంసిస్తూ అది బలానికేగాని, బలహీనతకుసూచన కాదని అన్నారట.

వైనా పాకిస్తాన్‌తో చేతులు కలిపిన విషయాన్ని గమనించినసోవియట్ నాయకులు ఈ కారణం వలన భారతదేశం తన ప్రస్తుత విధానాన్నుంచి మరలరాదని అభిప్రాయపడినారు.

ఈ వివాదంలో శాస్త్రి యొక్క శాంతియుతవైఖరిని భారత దేశము యొక్క అలీనవిధానాన్ని సోవియటు నాయకులు మెచ్చుకున్నట్లు తెలిసింది.

పాకిస్తాన్ గూడా అలీనవిధానాన్ని అవలంబించినట్లయితే భారతపాకిస్తాన్ దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఇరుదేశాలకు బలపడగలయని వారు అన్నట్లునమ్ముతున్నారు.

పాకిస్తాన్ ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు తీవ్ర చర్యలు

సమాచార శాఖ మంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, మే 10

పాకిస్తాన్ సాగిస్తున్న ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసికోవాలని రాష్ట్ర సమాచార మంత్రులు, డైరెక్టర్ల సభలో నిర్ణయించారు, ఇండియా అభిప్రాయాలను ప్రపంచానికి చాటేందుకు తీవ్రధోరణితో ప్రచారం సాగించాలనీ, కేవలం పాకిస్తాన్ ప్రచారాన్ని ఎదుర్కొనే ధోరణిచాలదని వీరు అన్నారు.

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్"కు ముద్రణలో ప్రథమ బహుమతి

న్యూఢిల్లీ, మే 10

బొంబాయిలోని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', 'మహారాష్ట్ర' పత్రికలకు 1964 రాష్ట్ర అవార్డులు లభించాయి. ఈ పత్రికల ముద్రణ అతి సుందరంగా వున్నదని నిర్ణయించారు.

న్యూఢిల్లీ 'హిందూస్థాన్ టైమ్స్' పత్రికకు రెండవ బహుమతి, బొంబాయి "ఎకనమిక్ టైమ్స్"కు మెరిట్ బహుమతి లభించాయి.

న్యూఢిల్లీలో "హేఫిజర్" నాటక ప్రదర్శనలు

న్యూఢిల్లీ, మే10

నోయెల్ కవర్డ్ ప్రఖ్యాత నాటకము "హేఫిజర్"ను బ్రిటిష్ హైకమీషన్ అమెచూర్ డ్రమెటిక్ క్లబ్ న్యూఢిల్లీలో ఏప్రిల్ 28 నుంచి ఆయిదు రోజులు ప్రదర్శించినది. ఢిల్లీలో నాటక కళాభిమానులకు పరిచితులైన నటులు చాలా మంది ఈ నాటకంలో నటించారు.

పాక్ దురాక్రమణకు మద్దతును ఇవ్వటం చైనా అవివేకం

కమ్యూనిస్టు నాయకుడు డా. రాజబహదూర్ గౌడు ఖండన

హైదరాబాద్, మే 10

భారతదేశం సహజీవనంలో విశ్వాసంతో, తన పొరుగు దేశాలతో శాంతియుత సంప్రదింపులద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని సదా ప్రయత్నిస్తూ వుండిన్నప్పటికీ తన దేశ సమైక్యతను రక్షించుకోడానికి సరిహద్దులపై జరుగుతున్న దాడిని తిప్పికొట్టేందుకు సిద్ధంగావుందని రాష్ట్ర మితవాద కమ్యూనిస్టు నాయకుడు డా. రాజబహదూర్ గౌడు నిన్న ఇక్కడ అభిప్రాయపడ్డారు.

భారత దేశం దురాక్రమణ చేసిందని అసత్య ఆరోపణలతో పాకిస్తాన్‌కి చైనా వంత పాటపాడి, పాకిస్తాన్‌కి మద్దతు ఇవ్వడం అవివేకమైన పనిఅని వారు నిశితంగా ఖండించారు.

నిన్న ప్రకాష్ గిర్జికోటిలో జరిగిన హైదరాబాదుశాఖ ఆంధ్రప్రదేశ్ ఆస్పత్రి ఉద్యోగులసంఘం వార్షికసభకు డా. గౌడ్ అధ్యక్షత వహించారు. ఆసందర్భంలో వారు ఉపన్యసిస్తూ కమ్యూనిస్టు చైనా-పాకిస్తాన్ దురాక్రమణ ప్రసక్తి తీసుకొచ్చారు.

ఆస్పత్రి ఉద్యోగుల సాధక బాధకాల గురించి మనం ఆందోళన చెందుతున్నప్పుడు వెంటనే దేశ సరిహద్దులలోవున్న ప్రమాదం కూడా వెంటనే జ్ఞాపకం వస్తుంది:

రెండేళ్ళక్రితం చైనా మనదేశంపై దాడిచేసింది. అతర్వాత కాల్పుల విరమణ జరిగిన తర్వాత కొలంబోలో ప్రతిపాదనలను చైనా అంగీకరించలేదు. సరిహద్దు ప్రాంతాలలో సర్దుకోవలసి వస్తుంది కాని ప్రస్తుతం కచ్‌సరిహద్దుపై పాకిస్తాన్ దాడిచేసింది. అమెరికన్ ఆయుధాలను ట్యాంకులను వారు ఉపయోగించారు. కచ్ సరిహద్దు ఏదో కొత్తగా వేసుకొంది కాదు. దేశ విభజన జరిగినప్పటినుండి ఈ ప్రాంతం ప్రత్యేకంగా వుంది. అయితే ఈ వాస్తవిక అంశాలన్నింటిని విస్మరించి చైనా పాకిస్తాన్ దురాక్రమణను బలపరచి అమెరికాతోపాటు పాకిస్తాన్‌కి సహాయపడడంలో సామ్రాజ్యవాద శక్తులను కూడా మరచిపోవడం చైనాగుడ్డి జాతీయ వాదాన్ని వ్యక్తపరుస్తుందని డా. గౌడ్ విమర్శించారు.

దురాక్రమణను ఎదుర్కొనడానికి రైతులు కార్మికులే అధికస్థాయిలో పూనాలి. ఇలాంటి తీర్మానంతో ప్రభుత్వం ఈ శ్రామికులసంక్షేమాన్ని పరామర్శించ జాగ్రత్తగా చూడకపోవడం ఆశ్చర్యకరం. విపరీతంగా పెరుగుతున్న ధరలు, పన్నులు, జీవనస్థాయి పడిపోవడము ఇవన్నీ సామాన్యుడిని అశక్తుడిని చేస్తున్నాయి.

ధనవంతులు విదేశీ గుత్తా వ్యాపారస్థులతో చేతులు కలిపి ఆర్థిక వ్యవస్థను గుప్పిట పెట్టుకొంటున్నారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం వెంటనే జాగరూకత ప్రజలను శక్తిమంతులు చేయడము మంచిదని డా. గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆసువ్యవస్థ ఉద్యోగులు కరువుభత్యం కొరకు పోరాడడానికి రాష్ట్ర ఉద్యోగుల ఉద్యమంలో పాల్గొంటారని డా. గౌడ్ అన్నారు.

ఆతర్వాత ఈ ఉద్యోగస్థులు జిల్లాలలో పెంపుదల. ప్రత్యేక వేతనాలూ ప్రమాద అలవెన్సులు, సరియైన ఉద్యోగ విధానాలు నగదురాగురించి డా. గౌడ్ వివరంగా మాట్లాడారు.

దేశ రక్షణకు మహిళల సంసిద్ధత

హైద్రాబాద్, మే 10

పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ నిన్న ఇక్కడ గోల్కొండలో బహిరంగ సభలో వారు తీర్మానం చేశారు. ఈ సభ నెహ్రూ స్మారక యువక సమితి అధ్వర్యాన జరిగింది. నగర కాంగ్రెసు కమిటీ మహిళా విభాగ సంయుక్త వ్యవస్థాపకురాలు శ్రీమతి సలీమ్ అష్రఫ్ అధ్యక్షత వహించారు.

ఈ సభలో కమ్యూనిస్టునాయకులు డా॥ రాజ్‌బహదూర్ గౌడ్, ఎం.ఎల్.ఎ. శ్రీ యమ్. యమ్ హాషిమ్ పురపాలక సంఘ సభ్యుడు శ్రీ సయ్యద్ రహమత్ అలీ ఉపన్యసించారు.

విస్తరణకాంక్ష కమ్యూనిస్టు సిద్ధాంతాలకే పూర్తిగా విరుద్ధమయినదని, చైనా భారత దేశాన్నే దురాక్రమణదారు అని అనడం ఆశ్చర్యంగా వుందని, ఈ పరిస్థితుల్లో ప్రతి వ్యక్తి దేశాన్ని రక్షించడానికి అన్ని విభేదాలను మరచి ఐక్యంగా కూడి వుండాలని డా॥ గౌడ్ అభిప్రాయపడ్డారు.

దేశ సమైక్యత ప్రాముఖ్యమును నొక్కిచెబుతూ హైదరాబాద్‌లోమాజీ సైనికులంతా దేశరక్షణకుతమ సేవలను అర్పించడానికి సిద్ధంగా వున్నారని శ్రీ హాషిమ్ చెప్పారు.

దేశంలోని మహిళల దరూ పురుషులతో పాటు దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి ఏ త్యాగానికయినా సిద్ధమేనని శ్రీమతి అష్రఫ్ నొక్కివక్కాణించారు.

దక్షిణ వియత్నామ్ సమస్య పరిష్కారానికి రాష్ట్రపతి సూచనలు

పరిశీలనలో వున్నట్లు డాక్టర్ ట్రాన్ వాన్-డో ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

దక్షిణవియత్నాం సమస్య పరిష్కారానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ సూచించిన పథకాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని దక్షిణవియత్నాం విదేశాంగ మంత్రి ఉప ప్రధాని అయిన డాక్టర్ ట్రాన్ వాన్ - డో నేడిక్కడ ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

అయితే మూడవపక్షంవారు చేసిన శాంతి ప్రతిపాదనలను పెకింగ్, హానోయ్ ప్రభుత్వాలు యింతవరకు తిరస్కరిస్తున్నందున, వాటి ఫలితాన్ని ఊహించడం కష్టమనిఅనుకనన్నారు.

వియత్‌కాంగ్ దురాక్రమణదారులు యుద్ధాన్ని నిలిపివేసి, ఉత్తర వియత్నాంలోని తమ స్థావరాలకు ఉపసంహరించుకొంటే, దక్షిణవియత్నాంసంభాషణలకు సిద్ధంగా వున్నదని ఉపప్రధాని అన్నారు. దురాక్రమణ చేసిన ప్రాంతాల నుంచి ఏ విధంగా ఖాళీ చేయవలసి రాదీ చర్చించడానికి తాముసిద్ధంగా వున్నామని ఆయన అన్నారు.

వియత్‌కాంగ్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వానికి అనుకూలముగా పరిస్థితులు మెరుగుపడినట్లుగా కూడా కనుపిస్తున్నాయనీ, ఇదివరకు దానికిరీత్యా కాలంపట్టినా, దీనికి పునాదులు వేయడం ప్రారంభమైందనీ ఆయన అన్నారు.

ఉత్తర వియత్‌నాంపై అమెరికా విమానదాడులను సమర్థించి, యీదాడులే జరుగకపోయినట్లయితే, దక్షిణ వియత్‌నాం పతనమై, కాంబోడియా, లావోస్, థాయ్‌లాండ్‌లు కమ్యూనిస్టుల స్వాధీనమైపోయి వుండేవని ఆయన అన్నారు.

భారత జాలర్లపై పాకిస్తానీల దాడి

కలకత్తా, మే 10

మాల్టా జిల్లాలోని పునర్నవా నదిలో చేపలు పట్టుకొనేవారిపై పాకిస్థానీయులు కొందరు జాలాలు, విల్లు ముక్కలతో దాడి చేశారు. ఈ దాడివల్ల ఎవరయినా మరణించిందీ లేదీ తెలియదు. పశ్చిమబెంగాలు సరిహద్దు పోలీసులు రాగానే, పాకిస్తానీలు పారిపోయారని నేటిరాత్రి ఇక్కడి పోలీసు కార్యాలయానికి చేరినవార్తవల్ల తెలుస్తున్నది.

కూచ్‌బీహార్ జిల్లాలో మరోవోట రోడ్డు పనిచేస్తున్న భారతకార్మికులపై కూడా తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం వారు దాడి చేశారు.

గస్తీ పోలీసులు రాగానే పాకిస్తానీలు వారిపోయారు

వైద్య ఉద్యోగులసంఘ వార్షికోత్సవాలు

హైదరాబాదు, మే 10

నిన్న సాయంత్రము ప్రకాశ్‌నగర్ కోఠిలో ఆంధ్రప్రదేశ్ జ్యాంటు ఉద్యోగుల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ సుందరరావు అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం హైదరాబాదు శాఖ వారి ద్వితీయ వార్షిక సమావేశము ప్రారంభమైన జరిగినది. రాజాబహదూర్ గౌడ్ అధ్యక్షత వహించారు విదేశ శక్తుల దురాక్రమణకు దేశము గురియైన సందర్భమున దేశరక్షణకు తాము సంసిద్ధులయి ఉండగా ప్రభుత్వం ఈ అవకాశాన్ని అరవముగా గయికొని ఉద్యోగుల న్యాయసమ్మత కోర్కెలను ఆమోదించక వారి ఉత్సాహాన్ని కొల్లగొట్టటానికి ప్రయత్నించేస్తే మా సంఘం సహించబోదని శ్రీ సుందరరావు అన్నారు

ఈ సందర్భమున యస్. జి. ఓ. ల పోరాటమును అయన ఉదాహరించారు. వేతన పరిష్కారమునకు కోర్కెలను సరించి తగుమార్పు లేదగు సమయ మాసన్న మయినదనియు. వైద్య ఉద్యోగుల పరిస్థితి మెరుగుపరచ బడవలెనని వారు ప్రస్తావించారు. ఎస్.జి.ఓ. ల సంస్థ సహాయ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. శ్రీ అమోలక్‌రామ్ జుండా ప్రస్థానం చేశారు.

ప్రకటనకు వలసవచ్చేవారి సమస్యల పరిశీలన

అబ్దుల్లా సన్నిహితులపై కాశ్మీర్‌లో రాళ్ళ వర్షం

సభికులను రెచ్చగొట్టే ప్రసంగం చేసినందుకు కోపోద్రిక్తులైన ప్రజల చర్య

శ్రీనగర్, మే 10

జామే మసీదులో జరిగిన బహిరంగ సభలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగించిన శ్రీ షేక్ అబ్దుల్లా అనుయాయులు కొందరు బయటికి రాగానే కోపోద్రిక్తులయిన ప్రజలు రాళ్ళురువ్వినట్టు తెలుస్తున్నది.

నిన్న సాయంత్రం జరిగిన ఈసమావేశంలో షేక్ సన్నిహితుడు మౌలానా సయీద్ మసూదీ, పొలిటికల్ కాన్ఫరెన్స్ స్థాపకుడు మొహియుద్దీన్ కారాకు గాయాలు తగిలాయి.

పోలీసుల కథనం ప్రకారం, వీరు ప్రయాణం చేసే జీపుపై ప్రజలు రాళ్లు రువ్వగా కిటికీ అద్దాలు పగిలి వీరు గాయాలుతిన్నారని విదిత మౌతున్నది. జీపుగ్లాసులు పోలీసులే లాఠీలతో పగుల గొట్టారని పవిత్ర కేశ కార్యాచరణ సంఘం ప్రతినిధి ఒకరు ఆరోపించారు.

పైసంఘటన జరిగినస్థలంనుండి శ్రీ మౌలానా శ్రీనగరాకు సమీపాన ముఖ్యమంత్రి నివాస భవనానికి వెళ్ళగా అక్కడ వారికి వైద్యం జరిగింది. గాయాలు చాలా స్వల్పమైనవని వారికి చికిత్సచేసిన వైద్యుడు తెలిపారు.

అంతకుముందు ఈ నాయకుడు మసీదులో ప్రసంగిస్తూ, శ్రీ అబ్దుల్లాపై ప్రభుత్వం ఆంక్షలు విధించడాన్ని నిరసిస్తూ మూడురోజులపాటు హర్తాళ్ళు జరపాలని విజ్ఞప్తి చేసి యుండిరి.

శ్రీ పతేసింగ్ విమర్శ

అమృత్‌సర్, మన దేశ సరిహద్దులపై దురాక్రమణ జరిపినటువంటి పాకిస్తాన్, చైనాల విషయంలో ప్రభుత్వము అవలంభించిన "బలహీన విధానాన్ని" తీవ్రంగా విమర్శిస్తూ ప్రభుత్వ వైఖరి కటువుగా ఉంటేనే దురాక్రమణ దారులను గెంటివేయగలమని అకాలీ నాయకుడు సంత్ పతేసింగ్ నిన్న వక్కాణించారు.

ఆదివారంనాడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ సంత్ ఈ విషయాలు పేర్కొన్నారు.

కోర్కెల సాధనకు నిరశన వ్రతం, బైఠాయింపు సమ్మె

విద్యుచ్ఛక్తి కార్మికులచే నోటీసు

హైదరాబాదు, మే 10

తమ కోర్కెలను సాధించడానికి పక్షం రోజుల తర్వాత 'నిరశన వ్రత,' బైఠాయింపు సమ్మె చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్మికులసంఘం, రామగుండం (ఐ. ఇన్. టి. యు సి.) వారు విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్టు-బోర్డు)కి నోటీసు ద్వారా తెలిపారు.

కార్మికుల సంఘం సభ్యులచే హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మెన్ నివాసగృహం ఎదుట, రామగుండంలోని పవర్ హౌజ్ దగ్గిర నిరశన వ్రతం ప్రారంభించబడుతుంది.

దక్షిణ వియత్‌నామ్‌కు ఆస్ట్రేలియన్ సైన్యాలు

జాన్‌బెరా, మే 10

(టాస్) దక్షిణ వియత్‌నామ్‌కు ఆస్ట్రేలియన్ సైన్యాలను పంపడానికి, ఆస్ట్రేలియన్ ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలను వ్యతిరేకించాలని, ఆ పార్లమెంటులోని లేబరుపార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది.

దక్షిణ వియత్‌నామ్‌కు ఆస్ట్రేలియను సైనికులను పంపరాదంటూ పార్లమెంటు భవనంముందు ఒక వ్యతిరేక ప్రదర్శన జరిగింది. దానిలో దాదాపు 3500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వివిధ రకములలో ఆహ్లాదకరమైన ఐస్‌క్రీమ్

మా ప్రత్యేకత

శాపయ్

రెస్టారెంట్ & బార్

(పర్ కండిషన్డు)

కోల్డు బీర్ దొరుకును.

గన్‌ఫౌండ్రి, ఫోన్: 35623. హైదరాబాద్.

ఈనాటి సవాలు....



ఆహారసమృద్ధి కావాలి...



ఆహారసమృద్ధి కోసం....

కిర్లోస్కర్

ఎన్ డబ్ల్యు-2 పంపు

STUSA KTL6/66

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 1003/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

హెడ్డాఫీసు: కిర్లోస్కర్ వాడి, జిల్లా: సాంగ్లి (మహారాష్ట్ర స్టేట్)

"పాక్ దురాక్రమణ ఆత్మవంచనతో కూడుకున్నది"

ఆంధ్రప్రదేశ్ గుడిసెల నివాసుల సంఘం వారి ఖండన

హైదరాబాదు, మే 10

కచ్ ప్రాంతంలో పాకిస్తాన్ చేసిన దురాక్రమణ ఆత్మవంచనతో-అన్యాయముతో కూడుకొన్న చర్య అని నిన్న ఆంధ్రప్రదేశ్ గుడిసెల నివాసుల సంఘం వారు ఒక తీర్మానం చేస్తూ ఖండించారు.

ఆంధ్రప్రదేశ్ గుడిసెల నివాసుల సంఘం నిన్న ఇక్కడ ఫస్టులాన్సర్స్‌లో సమావేశమై భారతదేశం పాకిస్తాన్‌ను వెనక్కు గెంటివేయడానికి తీసుకున్న దృఢమైన నిర్ణయాలపట్ల హర్షము వెలిబుచ్చారు. శత్రువును తరిమివేసి దేశ ప్రజల ఐక్యతను కాపాడడానికి తాము కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. ఐ. ఆంజనేయులు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశం జరిగేముందు నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణను ఉరేగింపుగా తీసుకెళ్ళారు.

....

సోవియట్ వైద్య శాస్త్ర పరిషత్తు సమావేశం

మాస్కో, మే 10

(టాస్) సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తు 21 వ సమావేశం మాస్కోలో జరిగినది. దాదాపు అన్ని యూనియన్ రిపబ్లిక్‌లలోని పరిశోధనాలయాలలో పనిచేసేశాస్త్రజ్ఞులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

సోవియట్ యూనియన్‌లో విరివిగా పరిశోధన జరుగుతూన్న గుండె జబ్బుల నివారణను గురించి యీ సమావేశంలో చర్చించారు. రక్తపోటు వ్యాధిని తగ్గించడానికి కావలసిన పరిస్థితులన్నీ సోవియట్ యూనియన్‌లో వున్నాయని శాస్త్రజ్ఞులు విశ్వసిస్తున్నారు. ఎందుచేతనంటే యీ దేశంలో రక్తపుపోటు నివారణకు వైద్య చర్యలు తీసుకోడానికి మాత్రమే పరిమితమై వుండకుండా, దానిని ఒక సాంఘిక సమస్యగాను, పరస్పర సంబంధాల సమస్యగాను పరిగణిస్తున్నారు.

రక్తపుపోటును నివారించే చర్యలలో పనిగంటలను తగ్గించడం, ఎక్కువ సెలవులు ఇవ్వడం, గృహ సమస్యను పరిష్కరించడం, స్త్రీలకు ఇంటి చాకిరీని తగ్గించడం మొదలయినవి క్రమముగా ప్రవేశపెట్టబడుతున్నాయి.

మత్స్య ప్రోటీన్ల ఉత్పత్తి ద్వారా ఆహార కొరతతీర్చే యత్నం

వాషింగ్టన్, మే 10

చేప ప్రోటీనులను అభివృద్ధి పరచటానికి అమెరికా కొన్ని మార్గాలను అన్వేషిస్తున్నది. పోషక ఆహారం లభించని కోట్లాది ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకారి కాగలదని అమెరికా దేశీయాంగశాఖ మంత్రి స్టువర్టు ఎల్. యుడల్ గత బుధవారం నాడు ఇక్కడ చెప్పారు.

"ఈ కొత్త పద్ధతివల్ల ఇంతవరకు సద్వినియోగపరచని సాగర సంపదలను వెలికితీసి ప్రపంచంలో విస్తారముగా ఉన్న ఆహారకొరతగల ప్రజలకు ఉపయోగపడేట్లు చేయటానికి వీలుంటుంది" అని ఉత్తరఅమెరికన్ మత్స్యశాఖ సమావేశంలో చేయటానికి తయారు చేసుకొన్న ఉపన్యాసములో శ్రీ యుడల్ చెప్పారు.

ప్రపంచంలో దాదాపు సగం జనాభాకు చాలినంత తిండి లభించటంలేదనీ 50 కోట్ల పైచిలుకు జనాభాకు పోషక ఆహారం లభించటంలేదనీ, అంచనా వేయటం జరిగిందని ఆయన చెప్పారు

ఈ క్లిష్ట సమస్యను పరిష్కరించటానికి అమెరికా 1971 లో సమితి ఆహార వ్యవసాయ సంస్థ శాలూకు చేపలు, బలవర్ధక ఆహారంఅంతర్జాతీయ సమావేశం నాటి నుంచి కృషి చేస్తున్నది. మత్స్య ప్రోటీనులను ఉత్పత్తి చేసి అన్ని వర్గాల ప్రజలకు అందేటట్లు సరఫరాచేసే పద్ధతులను రూపొందించాలని ఆ సమావేశం విజ్ఞప్తి చేసింది, అని శ్రీ యుడల్ చెప్పారు.

"నేడు ప్రపంచ వ్యాప్తంగా పోషకాహారకొరత తీర్చటంలో సాగరసంపదలను ఫలప్రదంగా వినియోగించుకోవచ్చు. వచ్చే నలభయి సంవత్సరాలలో పెరిగే ప్రపంచ జనాభాకు తగినంత ఆహారాన్ని సరఫరా చేయాలంటే ఇప్పటికంటే రెట్టింపు ఆహారాన్ని ఉత్పత్తి చేయవలసి ఉంటుంది. ఈ సమస్య దృష్ట్యా కూడా మత్స్య ప్రోటీనుల అభివృద్ధి చేయటం ఎంతయినా అవసరము" అన్నారు శ్రీ యుడల్.

దేశంలో పార్టీరహిత ప్రభుత్వానికి ఉద్యమం —గోరా

కొట్టాయం మే 10

కేరళ రాష్ట్రములో జాతీయ ప్రతినిధుల ప్రభుత్వ స్థాపనకు ఉద్యమం ప్రారంభం కావాలని సర్వోదయ నాయకుడు శ్రీ గోరా నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

రాజకీయ పార్టీల అభ్యర్థులుగా నిలిచే వారికి వోటువేయవలదనికూడా ఈ ఉద్యమమే ప్రజలకు నచ్చచెప్పాలనీ, ఎందుకంటే ఈ రాష్ట్రములో ప్రజాస్వామ్యం విఫలమవడానికి పార్టీలే కారణమని శ్రీ గోరా అన్నారు.

దేశం మొత్తంమీద పార్టీ రహిత, ఆడంబర రహిత ప్రభుత్వ స్థాపనకు నిజాయితీ పరులయిన వారంతా ఉద్యమం నడపడం అవసరమని కూడా శ్రీ గోపరాజు రామచంద్రరావు అన్నారు.

నిన్న ఇక్కడొక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, కేరళ మైసూరు రాష్ట్రాలలో అసంతృప్త వర్గానికి చెందిన కాంగ్రెసు వాదులు మరొకపార్టీ స్థాపనను వ్యతిరేకించాలని ఆయన కోరారు.

....

అంగారకగ్రహ యాత్ర కొనసాగిస్తున్న అమెరికా వ్యోమనౌక

వాషింగ్టన్, మే 10

అంగారకగ్రహానికి అమెరికా ప్రయోగించిన నాల్గవ మెరినర్ వ్యోమనౌక రోజుకు 10 లక్షలమైళ్ళచొప్పున పయనిస్తూనేఉన్నదని అమెరికా జాతీయ వైమానిక, వ్యోమపరిశోధన విషయాల సంస్థ నాసా తెలిపింది.

1961 నుంచి సోవియట్ యూనియన్ శుక్ర, అంగారక గ్రహాలకుచేసిన పది ప్రయోగాలూ విఫలమైనాయి.

అమెరికన్ మెరినర్ ఉపగ్రహము శాస్త్ర, ఇంజనీరింగు సమాచారాలను భూతలకేంద్రాలకు ప్రసారంచేస్తూనే ఉన్నది. సుదూర అంతరిక్షంనుంచి రేడియో సంబంధాలను పట్టుకోవటములో మెరినర్ రికార్డు సాధించిందని నాసా తెలిపింది.

గురువారంనాటికి మెరినర్ భూమికి 720 లక్షల మైళ్లదూరం సూటిగానూ 24 కోట్ల 90 లక్షల మైళ్ళదూరము సూరుంనిచుట్టునూ పయనించింది. భూమినుంచి అంగారకగ్రహానికి వెళ్లాలంటే సూర్యుని తప్పించుకొని పయనించాలి మెరినర్‌లో రెలివిజన్ కెమెరాఒకటిఉంది. ఇది జులై 14నాటికి అంగారక గ్రహాన్ని దాటిపోతూ, దగ్గరలో ఆ గ్రహాన్ని ఫొటోలుతీస్తుంది. అలాంటివి దాదాపు 22 ఫొటోలు తీయబడగలవని కొంటున్నారు. అంతా సవ్యంగా జరిగినట్లయితే అంగారక గ్రహానికి తొలి వ్యోమనౌకనుపంపిన ఘనత అమెరికాకు దక్కుతుంది.

భారత పారిశ్రామిక సంస్థకు కోటిడాలర్ల అమెరికా ఋణం

న్యూఢిల్లీ, మే 10

ఇండియాఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐ.ఎఫ్.సి.) కు అమెరికా కోటి డాలర్ల అప్పు ఇచ్చింది. డాలర్లలో ఇచ్చిన ఈఅప్పు 4కోట్ల76 లక్షల రూపాయలకు సమానం. ఈ అప్పు ఒప్పందంమీద ఎఫ్. సి. ఛేర్మన్ ఏ.బక్షీ, భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ జాయింటు సెక్రెటరీ సి. ఎస్. కృష్ణమూర్తి, ఇండియాలోని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు.ఎస్ ఐ.డి.) మినిస్టర్-డైరెక్టర్ డాక్టర్ జాన్ ఎ. లూయిస్ సంతకాలుచేశారు. ఏ.ఐ ఎస్. సి కి లభించిన ఈ డాలరు దర్యాన్ని ప్రయివేటు సంస్థలకు మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలుగా ఇస్తారు. అమెరికానుంచి సాధన సామగ్రులు, తెప్పించుకోటానికి, సాంకేతికులను అమెరికా నుంచి రప్పించుకోటానికి ఈధనాన్ని వినియోగించుకొంటారు.

ఈ కొత్త అప్పును రెండు అంచెలుగా తీరుస్తారు. ఐ.ఎఫ్.సి.ఈఅప్పును 15-సంవత్సరాలలో రూపాయలలో భారత ప్రభుత్వానికి చెల్లిస్తుంది. మొదటి 5సంవత్సరాలుచెల్లుచేయనవసరము లేదు. సంవత్సరానికి 5 శాతము చొప్పున వడ్డీచెల్లిస్తుంది. తిరిగి భారత ప్రభుత్వం 40సంవత్సరాలలో డాలర్లలో యు.ఎస్.ఏ ఐ.డి.కి ఈ అప్పును చెల్లిస్తుంది. మొదటి పదిసంవత్సరాలు చెల్లుచేయవలసిన పని లేదు. ఈ పది సంవత్సరాలలో 1 శాతము చొప్పున తర్వాత అప్పు తీరేంతవరకూ రెండున్నర శాతం చొప్పున వడ్డీచెల్లిస్తుంది.

....

మహిళల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

కృష్ణా జిల్లాపరిషత్ చైర్‌మన్ వివరణ

మచిలీపట్నం, మే10

స్త్రీలు తమ పిల్లల ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని కృష్ణా జిల్లాపరిషత్తు చైర్‌మన్ శ్రీ పి. కోటీశ్వరరావు కోరారు.

ఇక్కడ స్త్రీల క్లబ్ 38వ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ మహిళల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. కృష్ణాజిల్లాలో ఎక్కువ బాలికా పాఠశాలల ఏర్పరచవలసిన ఆవశ్యకత కలదన్నారు. క్లబ్ కార్యదర్శిణి శ్రీమతి బి. లక్ష్మిశ్రీగేశ్వరరావు వార్షిక నివేదికను చదివారు. క్లబ్ ఉపాధ్యక్షురాలు తురగ సీతారామమ్మ కృతజ్ఞతల తెలిపారు.

....

సిద్ధిపేట పట్టణంలో శంకర జయంతి

సిద్ధిపేట, మే 10

ఈనెల 8వతేదీనాడు స్థానికప్రశీహజానంద గీతాసమాజముహరు గీతా భవనములో జగద్గురు "శ్రీ శంకరాచార్యుల" జయంతి జరపినారు

ఉదయం 8 గంటలనుండి గీతాపారాయణం, నారాయణోపనిషత్ పారాయణం జరిగినవి తరువాత శ్రీ శంకరాచార్యులపటమునకు శాస్త్రోక్తముగా అర్చాధన జరిగినది.

గం॥ 9 నుండి 'సమావేశము' ఏర్పాటు చేయబడినది. సమావేశమునకు శ్రీ వేముగంటి నరసింహాచార్యులుగారు అధ్యక్షత వహించారు అధ్యక్షులు తమ తొలి పలుకులలో శ్రీ శంకరుల బోధలు ఆచరణలో పెట్టినట్లయితే వైదిక ధర్మము పునరుద్ధరింపబడి, భారతదేశము ప్రపంచమునకు ఆదర్శము కాగలదని తెలిపిరి, విద్వాన్ శ్రీ అచ్చినరసింహాచార్యులు ఉపన్యసించుచు. వేద ధర్మ సంస్థాపనకయి అవతరించిన మహనీయులు శ్రీ శంకరాచార్యులని, వారు భారతదేశమునకు నూతన చైతన్యమును, వికాసమును కలిగించినారని వివరించుచు శ్రీ శంకరాచార్యుల జీవిత విశేషములను, బోధలను గూర్చి విపులముగా తెలిపారు. పిమ్మట శ్రీయుతులు మెట్టామళ్ళన్న, సాంబయ్య, విధుమాళి, గోవిందాచార్యులు ఉపన్యసించారు.

శ్రీ రేకా అంబయ్య కృతజ్ఞతలతో సమావేశము ముగిసినది.

(స్వ. వి.)

....

ఢిల్లీలో రవీంద్ర జయంతి ఉత్సవం

న్యూఢిల్లీ, మే 10

సాహిత్య, సంగీత, లలితకళా అకాడమీల సంయుక్తాధ్వర్యమున రవీంద్రనాథ టాగూరు జయంతి నిన్న ఇక్కడ అధికసంఖ్యలో పాల్గొనిన ప్రజానీకము సమక్షమున జరుపబడినది.

పార్లమెంటు సభ్యులు కేంద్ర మాజీ మంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి అధ్యక్షత వహించారు. రవీంద్ర సంగీత కార్యక్రమము ఈ ఉత్సవ సందర్భమున ఏర్పాటు చేయబడినది.



హైదరాబాద్-ఎ

బుధవారం మే 12

405.4 మీ

ఉ॥ 6-30 సుప్రభాతము, కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి: దమ్మపదం, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 పి. అరుణాచలం: నాదస్వరం, 7-45 వసుమతి దంతాలే: తుమ్రీ, 8-00 అం-వా, 8-15 లలిత సంగీత: వి. వసంత, 8-30 పి లక్ష్మి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, స్త్రీలకార్యక్రమము, 1-30 సిద్ధేశ్వరీదేవి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-20 సారంగి: నిలయవిద్వాంసుడు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుతాంశం, 6-20 హైదరాబాద్ లి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ లి వలె, 7-30 చిత్రికదంబము, 8-00 నాటిక, (విజయవాడ నుండి రిలే), 8-30 ఎస్. బి రాజకుమారి: భజన్, -845 ఈమాసపు పాట: ఎ. బి. సావిత్రి, రచన: ఆర్ భద్రిరాజు, సంగీతం: మంచాల జగన్నాథరావు, 8-50 విరామ సంగీతం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-45 వసుమతి దంతాలే: ఖయాల్, 10-00 పామ్ - ఇ - ఖురిబాన్, ఉర్దూ లో కార్యక్రమము, 10-30 అం-వా.

హైద్రాబాద్-బి

89.42 మీ

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, వర్షాసారము 1

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె.

42.02 మీ

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-30 ఆకాశవాణివాద్యగోష్ఠి, 1-40 హైదరాబాద్ ఎ వలె, 2-01 పి. పూర్ణచంద్రరావు.

60.12 మీ

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 8-40 విరామ సంగీతం, 9-45 పి. పూర్ణచంద్రరావు.

విజయవాడ

357.1 మీ

ఉ॥ 6-30 శుభోదయము, వర్షాసారవిశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి, 7-00 7-15 చతురంగము, కదంబ కార్యక్రమం, 7-30 దత్తాద పాండురంగరాజు, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం, (హైదరాబాద్ నుండి రిలే), 8-30 హైదరాబాదు వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైదరాబాదు నుండి రిలే), 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుతాంశము, (హైదరాబాద్ నుండి రిలే), 6-20 గ్రామస్థుల కార్యక్రమం, ఎమ్. బుచ్చిలింగప్పశాస్త్రి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సరస వినోదిని, సమస్యాపూరణం, 7-45 అజ్ఞాత హిందీ గద్య రచన, 7-55 విరామ సంగీతం, 8-00 కోట సింగరాజు నాటిక, 8-30 మొహరం ప్రసంగం, మొహ్మద్ ఖైరుల్లా, 8-40 ఫిల్మ్ సంగీతం, 9-00 అం-వా, 9-15 - 9-25 విరామ సంగీతం, 9-45 లలిత సంగీతము: కె. ఎస్. వీరరాఘవన్, 10-00 దత్తాద పాండురంగరాజు, 10-30 అం-వా.

అస్సాం-పాకిస్తాన్ సరిహద్దుపై కాల్పులు

షిల్లాంగ్, మే 10

అస్సాం-తూర్పుపాకిస్తాన్ సరిహద్దుపై ఉన్న చాప్ కి పై పాకిస్తాన్ మూడు రౌండ్లు కాల్పులు జరిపారు.

ఎవరూ చనిపోలేదని వార్త. చాప్ కి అస్సాం రాజధానికి 42 మైళ్ళు దక్షిణముగా ఉంది.

శంకరుని సిద్ధాంతమే దేశ సమైక్యతకు మార్గమట!

కేంద్ర మంత్రి అలగేశన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 10

అయిదు రోజులపాటు జరిగి శంకర జయంత్యుత్సవాలు ముగిసిన సందర్భములో జరిగిన ఒకసభలో ఈసభనేర్పాటు చేసిన శంకరసంస్కృతి విజ్ఞానఅకాడమీ అధ్యక్షులు, కేంద్రమంత్రిఅయిన శ్రీ ఎ.వి. అలగేశన్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు శంకరుని అద్వైత సిద్ధాంతమేమార్గోపాయమనిఅన్నారు.

ఈ అయిదు దినాలలో అనేకమంది విద్వాంసులు శంకర సిద్ధాంతం గురించి ఉపన్యాసాలిచ్చారు.

కంచికామకోటి పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య శంకర సిద్ధాంతాన్ని ప్రచారం చేసినందుకు ఆయనను అభినందించారు.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవం

హైదరాబాద్, మే 10

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవము నిన్న సికింద్రాబాద్ లేడీబార్టన్ శిశుసంక్షేమ కేంద్రంలో రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసయిటీ ఆధ్వర్యాన జరిగింది. గాంధీ అసుపత్రి (సికింద్రాబాద్) ఆర్.యమ్.ఓ.రాష్ట్రరెడ్ క్రాస్ కమిటీ కార్యాచరణ సభ్యుడు డా॥ యూసుఫుమీర్జా అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ యస్. నారాయణస్వామి స్వాగతోపన్యాసం ఇచ్చారు. వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ సి.హెచ్. భాస్కరరావు రెడ్‌క్రాస్ సొసయిటీ చరిత్రను సంక్షిప్తంగా చదివారు.

మానవాళిసేవకు అంకితమయిన ఈ సంస్థ రోగ పీడితులకు విశేషంగా సహాయ పడుతున్నదని డా॥ యూసుఫుమీర్జా ఉపన్యసించారు.

రెడ్‌క్రాస్ గీతాన్ని శ్రీ యస్. రఘురాం కుమార్‌పాడి వినిపించారు.

చిక్కడపల్లి వాస్తవ్యురాలు శ్రీమతి సరోజినీ దేవి రెడ్‌క్రాస్ కార్యకలాపాల సహాయార్థం రు. 14.90 లు తమఇంటిలో పొదుపుచేసి సమర్పించారని శ్రీ యస్. నారాయణస్వామి ప్రకటించారు.

అంజలి-సికింద్రాబాద్

ప్రతిరోజు ఉ॥ 10-30 కు

ప్రత్యేక ఆట

మాయలమారి

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, అంజలీదేవి, ముక్కామల, శివరావు.

నేడే ఆఖరి రోజు

వరలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి.

సంగీతం:

ఘంటసాల

అంజలి-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—ఈస్టిండియా విడుదల

నేడే ఆఖరి రోజు

ఎన్. ఎ. టి. వారి:

సీతారామకల్యాణం

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, బి. సరోజాదేవి, నాగయ్య.

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—ఈస్టిండియా రిలీజ్

17 వ వారం

జోహర్ ఫిల్మ్స్ వారి:

జోహర్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, ఐ.యస్. జోహర్, సిమి, సోనియా సహాని.

దర్శకత్వం:

ఐ. యస్. జోహర్

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 6-15, 9-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

36 వ సంయుక్త వారం!

మూవీ టాకీస్ వారి

పాండవ వనవాసము

సమర్పణం K.కామేశ్వరరావు దర్శకం A.S.R.ఆంజనేయులు

రాహత్ రీగల్

ముషీరాబాద్ ఖైరతాబాద్

ప్రతిరోజు 2 ఆటలు:

—వాణి రిలీజ్

4వ సంయుక్త వారం

కిషోర్ సావన్:

పూనమ్-కి-రాత్

(వయోజనులకు మాత్రమే)

తా: మనోజ్‌కుమార్, కుముద్ చుగాని, నందిని, శిష్ కుమార్, రవీంద్ర దెవర్ధి, లాజేంద్రనాథ్, ప్రవీణ్ చౌదరి, కిషోర్ సాహు.

నిర్మాణం, దర్శకత్వం:

కిషోర్ సాహు

సంగీతం:

సలీల్ చౌదరి

నౌరంగ్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30.

మరియు

రీగల్ చిత్రలేఖ

బోరంగాబాద్ మీరట్

—విజయ రిలీజ్.

6వ సంయుక్త వారం

విభూతి మిత్రాస్:

జీచాహ్తా హై

తా: జాయ్‌ముఖర్జీ, రాజశ్రీ, రాజేంద్రనాథ్, అనిలకపూర్, మోతీలాల్, నజీర్ హుస్సేన్, జీవన్, శ్యామ, పూర్ణిమ.

దర్శకత్వం: విభూతిమిత్ర.

సంగీతం: కల్యాణ్‌జీ-ఆనంద్‌జీ

బసంత్ కాయిటాకీస్

హైదరాబాద్ లాలాగూడ

ఆటలు: 8-15, 6-30, 9-30

-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

నేటి రాత్రి

ఫిల్మిండియా వారి:

సంగ్రామ్

(కలర్‌లో కొంతభాగం)

తా॥ దారాసింగ్, గిజాంజలి, రంధావ, అరుణా ఇరాని, మాగుణి, ఉమాదత్, కింగ్ కాంగ్.

దర్శకత్వం:

బాబుభాయ్ మిస్త్రీ

సంగీతం:

లాలా అసార్ సత్తార్

ప్యాలెస్ సటురాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 8-30, 6-30, 9-30

అలంకార్ టాకీస్-లాహూర్

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

6వ సంయుక్త వారం



అశోక్ - హైదరాబాద్

మినర్వా- సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30.

మరియు

మార్కండేయ మోహన్

వరంగల్ నిజామాబాద్

సుందర్ - ఖమ్మంమెట్ట

—విజయ రిలీజ్.

రేపే ఉ॥ 10-30 నుండి

ప్రముఖ జానారాగం, భావ్యమైన సంగీతంతో ఉత్తేజకరమైన కథా ప్రధాన చిత్రం

విజయభాస్కర్ మూవీస్ VJB తోడూ నీడా

రంజిత్ ఇండియా అర్పిస్తున్నది

నిర్మాతలు: ఎన్.ఎస్.భట్ & ఎ.రాజిరెడ్డి

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

ప్రభాత్ హైదరాబాద్ — అంబలి సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 10-30, 2-15 6-00, 9-30.

నిరాశచెందక ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

రెండు థియేటర్లలో ఉదయం 11-00 నుండి రాత్రి 8-00 వరకు మీ సీట్లు ముందుగా బుక్ చేసుకోండి.

రాజరాజేశ్వరి- వరంగల్ అశోక్- నిజామాబాద్

నాగేశ్వర- కొత్తగూడెం

— ఈస్టిండియా రిలీజ్.

నేడే చూడండి నేడే చూడండి

కమల్ ప్రొడక్షన్స్ వారి

నిర్మాత: దర్శకుడు: బి.విఠలాచార్య

చంద్రహాస

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి!

దీపక్ హైదరాబాద్ & అజంతా సికింద్రాబాద్

బాబూ మూవీస్

తేనెమనసులు

(ట్రస్టుమన్ కలర్ చిత్రం)

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు నిర్మాత: C. సుందరం

శోభిలిస్.

దీపక్ - హైదరాబాద్ అజంతా - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 6-00, 9-30

లేఖాస్త్రం

కాచాపూర్ గ్రామ ప్రజల యిబ్బందులు

అరాం!

నిజామాబాదు జిల్లా కామారెడ్డి తాలూకాలో దోమకొండ బ్లాకుకు చెందిన కాచాపురము గ్రామము చెరువులోనికివచ్చే వాగు నీరును మల్లారెడ్డిపేట గ్రామవాసులు తెగగొట్టుకొనిపోయి వారి చెరువు నింపుకుంటూ అధికవయిన నీరును వృథాగా విడిచి పెడుతున్నారు. ఆ వాగునీరు దాదాపు 8 తరాలనుండి కాచాపురము చెర్వులోనికి వచ్చుచు ఉంది. ఇప్పుడు కొందరు అన్యాయమునకు దిగినందున మా గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు.

ఇచ్చటి ప్రజలు తిండిలేక మలమల మాడిపోతున్నారు. పిన్నల కష్టములు ఆ దేవునికి తెలుసు నోరులేని పశువుల అవస్థలు చెప్పనలవి కాదు.

మనది పంచాయతీ రాజ్యము అనగా రామరాజ్యము, ఈ రామరాజ్యములోనే యింత అన్యాయము జరుగుతుందంటే మన స్వతంత్ర యిహవ్రాజికి ఆత్మ శాంతి భంగము కలిగించిన వాళ్లము అవుతాము.

కాని ప్రభుత్వము ఒకవైపు వ్యవసాయమును అభివృద్ధి చేయడము కొరకు ప్రాజెక్టులు నిర్మించుతున్నారు కాని గ్రామచెరువులను పరిశీలించము లేదు.

ఈ చెరువుక్రింద సాగుబడిఅయే ఎకరాల సంఖ్య 1200 కాని ఇపుడు 25 ఎకరాలు సాగుబడి అవుతున్నది. అనగా యెంతభూమి సేద్యముచేయక నిరుపయోగమైనదో ప్రభుత్వమే పరిశీలించగలదు. లేదంటే కరువును ఆహ్వానించినట్లు దగలదు. దయచేసి ప్రభుత్వము తత్ విషయములో సత్వర చర్య గయికొని మా గ్రామ ప్రజలకు తగు న్యాయము చేయగలరని విజ్ఞప్తి చేయుచున్నాము.

ఇట్లు

లింగ రెడ్డి సర్పంచ్

గ్రామ పంచాయతీ కాచాపూర్

ఇండియాలో పత్రికా రచయితలకు శిక్షణ

న్యూఢిల్లీ, మే 10

బ్రిటిష్ లిబ్రిటిక్ దినపత్రిక "ది గార్డియన్" చీఫ్ సబ్ ఎడిటర్ శ్రీ మైకేల్ హైన్స్ ఇండియాలో ఆరు నెలలుఉంటున్నారు వివిధ వార్తాపత్రికల కాలూకు సబ్ ఎడిటర్ల సౌకర్యానికి ఢిల్లీలోని ప్రెస్ ఇన్స్టిట్యూటు ఆఫ్ ఇండియాలో ప్రస్తుతం ఆరు వారాల శిక్షణ నిరవహిస్తున్నారు. అంతర్జాతీయ ప్రెస్ ఇన్స్టిట్యూటు ఆధ్వర్యాన ప్రెస్ ఇన్స్టిట్యూటు ఆఫ్ ఇండియాకు సలహాదారుగా శ్రీ హైన్స్ ఆరు నెలలు పనిచేస్తున్నారు.

ఈ వేసవిలో దక్షిణ భారతములో పర్యటించి సీనియర్ పత్రికా రచయితల సౌకర్యానికి సదస్సును నిరవహిస్తారు శ్రీ హైన్స్. ఢిల్లీకి తిరిగి వచ్చి రిపోర్టర్ల సౌకర్యానికి ఆరు వారాల శిక్షణ నిర్వహిస్తారు. 20 సంవత్సరాలుగా పత్రికా రచయితగా పనిచేస్తున్నారు శ్రీ హైన్స్ "దిగార్డియన్" పత్రికలో 1951 లో చేరారు ప్రస్తుత ఉద్యోగం లో రెండు సవత్సరాల క్రిందట చేరారు. వారి భార్య కూడా అదే పత్రికలో పనిచేస్తున్నారు. ఆమె కూడా యిప్పుడు భారతదేశానికి వచ్చారు.

వియత్నాం యుద్ధానికి అమెరికాలో ప్రజా వ్యతిరేకత

న్యూయార్కు, మే 10

(టాస్) అమెరికా రక్షణ శాఖకు వచ్చే ఉత్తరాలలో ప్రతి 8 లోను 7 ఉత్తరాలు, వియత్నామ్‌లో అమెరికన్ యుద్ధ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాయి అని "యునైటెడ్ స్టేట్సు న్యూస్ అండ్ వరల్డు రిపోర్టు" పత్రిక తెలియజేస్తున్నది.

అయినప్పటికీ అమెరికన్ యుద్ధ కార్యాలయం యీ ప్రజా వ్యతిరేకతను పెడచెవిని పెడుతోంది. "ఈ వ్యతిరేకత వస్తుదని మేము వూహించినదే అయినా, మాకు వచ్చే ఉత్తరాల ఆధారముగా మేము యుద్ధాన్ని నడపదలచుకోలేదు" అని ఒక ఉన్నతాధికారి అన్నట్టుకూడా ఆ పత్రిక పేర్కొంది.

దక్షిణఆఫ్రికాలో ఉద్యోగాలు చేయరాదని బ్రిటిషుపైఁట నిర్ణయం

లండన్, మే 10

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి విద్వేష విధానానికి నిరసనగా, దక్షిణాఫ్రికా ప్రభుత్వంలో ఉద్యోగాలు చేయరాదని సూపర్ వైజర్ నిర్బంధసంఘం కార్యదర్శి క్లయిన్ జెన్‌కిన్స్ సంఘ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సంఘము లో 41 వేల మంది సభ్యులు వున్నారు. బ్రిటిష్ వైద్యశాస్త్ర ఇంజనీర్లు యెయిరా దక్షిణాఫ్రికాలో ఉద్యోగాలను అంగీకరించలేరు.

ఎన్నిక పిటిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో బ్రహ్మానందరెడ్డికోసం పని చేశానని చెప్పగా, మరొకసాక్షి కూడా తానొక్కడినే పనిచేశానని చెప్పటము పరస్పర విరుద్ధంగా వున్నాయని ఎత్తి చూపారు.

బి శేషయ్య అనే బ్రహ్మానందరెడ్డి సాక్షి టిబ్యునల్ ముందు సాక్ష్యము ఇవ్వటానికి వెలరోజుల ముందు సమితి నుంచి ఎడ్లు కొనటానికి వెయ్యిరూపాయలు అప్పుతీసుకొన్న విషయాన్ని ఈ చౌదరి కోర్టు వారి దృష్టికి తీసుకొనివస్తూ ఈయన సాక్ష్యం స్వప్రయోజనంతో కూడుకొన్నది. కాబట్టి, నమ్మటానికి వీలులేదని అన్నారు.

గ్రామంలోని తెలగ కులస్థుల వోట్లనుకూడా కొన్నారని పిటిషనర్ చేసిన ఆరోపణను బ్రహ్మానందరెడ్డి వైపు నుంచి ఇంతవరకు నిరాకరించని విషయాన్ని ఎత్తిచూపారు.

ఇవన్నీ బ్రహ్మానందరెడ్డి వోట్లు కొన్నాడనే ఋజువు చేస్తున్నాయని అన్నారు.

ఇంతలో టిబ్యునల్ మధ్యాహ్నానికి వాయిదా పడింది.

ఆదివారం వివరాలు

నిన్నటి రోజున శ్రీ చౌదరి తన వాదాన్ని కొనసాగిస్తూ కొమరెపూడి, పాలడుగు గ్రామాలలో శ్రీ చంద్రమౌళి తరఫున ఉండే వోటర్లను శ్రీ బ్రహ్మానందరెడ్డి తన వైపు ఎలా త్రిప్పుకొన్నాడో సిరూపించటానికి యత్నించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి 6 ఫిబ్రవరి 62 తేదీ పాలంతంలో కొమరెపూడి గ్రామానికివెళ్ళి హరిజనులు కాంగ్రెసుకు వోటుచేస్తే ఇళ్ళిస్తామని చెప్పారనీ ఆ తరువాత శ్రీ వెంగళరెడ్డివెళ్ళి వోటుకు పదేసిరూపాయలచొప్పున ఇస్తానని చెప్పినట్లు చెప్పారు. బ్రహ్మానందరెడ్డి మరదలను పెళ్ళిచేసుకొన్న శ్రీ నరసిరెడ్డి ఆ గ్రామంలో రెండు రోజులుండి బాలింగ్‌రోజున వోటరుకు పదేసిరూపాయలు పంచిపెట్టాడని చెప్పారు.

ఆరవతేదీన కర్నూలులో వున్నానని, ఆ తరవాత ఆత్మకూరువెళ్ళానుకాబట్టి పైవిషయాలు సత్యదూరమనే బ్రహ్మానందరెడ్డి వాదనను నిరాకరిస్తూ కర్నూలు గెస్టుహౌస్‌లో ఏ భాగంలో వున్నారో, ఆత్మకూరులో ఏ స్నేహితుని ఇంట్లో విడిదిచేశారో ఆయన పేరుకూడా గుర్తులేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినవిషయాన్ని గుర్తుంచుకోవాలని శ్రీ మంగయ్య చౌదరి కోరారు.

పాలడుగుగ్రామంలో వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు అనేఇరువురకు రెండు పార్టీలున్నాయనీ, శ్రీ చంద్రమౌళి ఈ గ్రామానికి వచ్చినపుడు ఇరువురూ కూడా చంద్రమౌళికి వోట్లిస్తామని, ప్రచారంచేస్తామని వాగ్దానం చేశారని చెప్పారు తర్వాత శ్రీ వెంగళరెడ్డి ఈ గ్రామము వెళ్ళి వీరయ్య అనే కంట్రాక్టరును కల్సుకోవటము, ఆ కంట్రాక్టరు చెన్నవేడ్రంఅనే హరిజనుణ్ణి పిలిచి వందరూపాయిలివ్వటం జరిగిందని, పోలింగురోజున వేంద్రం బ్రహ్మానందరెడ్డికే వోటుచేశాడని అన్నారు.

కోటేశ్వరావు, సత్యనారాయణ పార్టీలు ఒకరికొకరు శత్రువులనే బ్రహ్మానందరెడ్డి వాదనను కాదంటూ వారిరువురూ 1962 ఎన్నికల్లో శ్రీ చంద్రమౌళికోసం పనిచేశారని అతర్వాత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరూ పోటీచేసి గెలిచారనిఅన్నారు.

టిబ్యునల్ రేపటికి వాయిదా పడింది.

తవ్వకాలలో బౌద్ధ విహారాలు విగ్రహాలు బయల్పడ్డ వైనం

అహ్మదాబాద్, మే 10

గుజరాతీలోని జునాగఢ్ జిల్లాలో అనేక బౌద్ధ శిథిలాలు బరోడా విశ్వవిద్యాలయానికి చెందిన పురావస్తుశాఖవారు జరిపిన తవ్వకాల్లో కనుగొన్నారని గుజరాత్ బౌద్ధ సంఘము వారు ప్రకటిస్తున్నారు.

ఈసంఘము వారునేడుచేసిన పత్రికా ప్రకటనలో ఈతవ్వకాలల్లో ప్రాచీన స్మారకాలు కొన్నిబౌద్ధ విహారాలు బయల్పడ్డాయని ఇందులో 30 గదులు ఇంకా సౌదర్య కళాపూర్ణమైన 30 బుద్ధ విగ్రహాలు పరిలోన్న చారిత్రక ప్రాముఖ్యముగల శిథిలాలు కన బడ్డాయని పేర్కొన్నారు.

ప్రస్తుతము ఈజిల్లాలో ఉన్న శ్యామలాజీ గ్రామము పూర్వము 'కర్మాంతిక' అనే పేరుతో శ్యామలాజీ గ్రామం దగ్గరలోని మరోగ్రామము 'వచేంతిక' అనే పేరుతో వ్యవహరించబడేవని ఈసంఘమువారు అంటున్నారు.

ఈ శిథిలాలు క్రీ. శ. 206కి చెందినవని ఈపత్రికాప్రకటన తెలుపుతున్నది.

కిచ్‌లో అమెరికా ఆయుధాల ప్రయోగం

లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, మే 10

కిచ్‌లో పాకిస్తాన్, ఇండియాకు వ్యతిరేకంగా, అమెరికా ఆయుధాలను ఉపయోగించడంపై భారత ప్రజల భావాలు దేశాలను అమెరికా ప్రభుత్వానికి తెలియనేసిందనీ, అమెరికా ప్రభుత్వము వైఖరి తెలిసేంతవరకు దీనిపై ఎలాంటి ప్రకటన చేయడం హాంఛనీయముకాదని ప్రధాని శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి నేడు లోకసభలో తెలియచేశారు.

అమెరికా అయుధాలను పాకిస్తాన్ ఉపయోగించడాన్ని భారత ప్రజలు, పార్లమెంటుకూడా అమిత్ర చర్యగా భావించగలదని అమెరికాకు తెలియచేశారాఅని శ్రీ సాధ్‌పాయ్ ప్రశ్నించగా శ్రీ శాస్త్రి పై సమాధానమిచ్చారు.

ఈఅంశంపై అంతకుపూర్వం రక్షణ మంత్రి శ్రీ వై.బి.చ్యవన్ అనేక ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

"ఎవరు మాశత్రువైనా, వారిపై మాకు సప్లయిఅయిన అన్ని రకాల అయుధాలను ప్రయోగిస్తాము" అని అయూబ్ ఖాన్ చేసిన ప్రకటనను శ్రీ హేం బారువా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

వార్తాపత్రికలలో అయూబ్ ఖాన్ ప్రకటన చూశామనీ, యీ ప్రకటనను అమెరికా ప్రభుత్వ దృష్టికి తెచ్చామని రక్షణమంత్రి శ్రీ చవన్ అన్నారు.

ఇంతవరకుఅమెరికావైఖరి తెలియలేదు.అమెరికాపాకిస్తాన్‌కునప్లయిచేసిన అయుధాలను ఇండియాపై మాత్రమే ప్రయోగిస్తారాఅని శ్రీ బారువాప్రశ్నించారు.

ఈవిషయాన్ని అమెరికా ప్రభుత్వ దృష్టికి తెచ్చామని రక్షణ మంత్రి శ్రీ చవన్ సమాధానమిచ్చారు.

పాకిస్తాన్‌కు ఇకముందు అయుధాల సహాయం చేయవద్దని ఇండియా అమెరికాను కోరలేదని శ్రీ ఎస్. ఎన్. ద్వివేది ప్రశ్నకు శ్రీ చవన్ సమాధానమిచ్చారు.

అమెరికా అయుధాలను పాకిస్తాన్ ప్రయోగించినట్లు ఇండియా చేసిన ఫిర్యాదుపై అమెరికా సమాధానమివ్వనప్పుడు కచ్ ప్రాంతాన్ని సందర్శించడానికి అమెరికా సైనిక నాయకులకు ఎందుకు అనుమతిచ్చారని శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రశ్నించారు.

అమెరికా అయుధాలను పాకిస్తాను పై ఇండియా ప్రయోగించడంలేదనీ అందువల్లకచ్ ప్రాంతాన్ని సందర్శించడానికి అమెరికా కోరినప్పుడు వారంతటవారు స్వయంగా పరిస్థితిని పరిశీలించేందుకు అనుమతించామని చవన్ అన్నారు.

పాకిస్తాన్ ఇండియాపై దురాక్రమణచేస్తే, ఇండియా కొనగోలు చేసిన అయుధాలను పాకిస్తాన్‌పై ప్రయోగి చకూడదనే నియమంవున్నదా అని శ్రీ కె. డి మాలవీయ ప్రశ్నించగా అలాంటిదేమీలేదని మంత్రి సమాధానమిచ్చారు.

ఇండియాపై పాకిస్తాన్ అమెరికా అయుధాలనుప్రయోగించినవిషయమై అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చిస్తున్నదనీ, పాకిస్తాన్ వైఖరి తెలియడనీ అంతకుపూర్వం విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

నాగాలాండ్‌లో సైనిక చర్యలు

జులై 15వరకు నిలిపివేసినటు శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

నాగాలాండులో సైనిక చర్యలను జులై 15వ తేదీవరకు నిలిపివేశామనీ, నాగరహస్య నాయకులు తమలో తాము సంప్రదించుకొనే దుకు వారికి మరికొంత వ్యవధి యిచ్చామని శాంతి సంఘము అభిప్రాయ పడినందున యీ వ్యవధి యిచ్చామనీ విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

బేగంపేట్ గ్రామములో వాసెక్టమీ శిబిరం

హైదరాబాదు, మే 10

బేగంపేట గ్రామములో మే 3వ జరిగిన వాసెక్టమీ శిబిరములో 24 మంది ఆపరేషన్ చేయించుకొన్నారు. అలేర్ జిల్లాకు సంబంధించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, సంచార కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సశాఖ ఆధ్వర్యాన ఈశిబిరము నిరహించబడింది.

అంతకుపూర్వము ఫిబ్రవరి-ఏప్రిల్ మాసాల్లో కొల్లూరు, ఆలేరు ల్లో కుటుంబనియంత్రణ శిబిరాలు నిర్వహించారు అక్కడ మొత్తం 89మంది ఆపరేషన్ చేయించుకున్నారని తెలుస్తున్నది.

విశాఖ పట్టణంలో తుత్తునాగం ఫ్యాక్టరీ

విదేశాలతో సంప్రదించ నున్నట్లు శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

కలకత్తా, మే 10

విశాఖ పట్టణములోకాని గోవాలోకాని తుత్తునాగం కరిగించే ఫ్యాక్టరీని ఏర్పాటుచేసే విషయమై తాను విదేశాలతో సంప్రదించగలనని ఉక్కుశాఖ మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు ఇక్కడ విలేఖరులతో అన్నారు.

హంగరీ సహకారముతో మధ్య ప్రదేశ్‌లోని కోర్బాలో నెల కొల్పదలచిన అల్యూమినం ఫ్యాక్టరీ విషయమై కూడాచర్చించగలనిఆయనఅన్నారు.

మే 25న బయలుదేరి తమ రష్యా, పోలండు, హంగరీ, పశ్చిమ జర్మనీ, బ్రిటన్ మొదలైన దేశాలలో ఒక నెల రోజులు పర్యటించగలనని ఆయన తెలిపారు. నాల్గవ ప్రణాళికలోపరిశ్రమల రంగంలోని మూడుఫ్యాక్టరీల శక్తిని పెంపొందించే విషయాన్నిగురించిలాభాలో ప్రాజెక్టును గురించికూడా చర్చించనున్నట్లు శ్రీ సంజీవరెడ్డి తెలియచేశారు.

వచ్చే ప్రణాళికలో 16.5 మిలియనుల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యము కొంత అతిశయోక్తిగా ఉన్నట్లు కనిపించినా, ఇది అసాధ్యము కాదని ఆయన అన్నారు.

రష్యాతో భిలాయ్ ఫ్యాక్టరీ ఉత్పత్తిశక్తిని పెంచే విషయమై చర్చిస్తానన్నారు పశ్చిమజర్మనీతోదుర్గాపూర్ ఫ్యాక్టరీ విషయమై చర్చిస్తానన్నారు.

పత్రికా విలేఖరుల సాహస బాధకాలు

ఢిల్లీ గోష్టిలో అనుభవాల వివరణ

న్యూఢిల్లీ, మే 10

రాజధానినుంచి వార్తలు సంపాదించటము కష్టమైన, సున్నితమైన కార్యమని, కొంచెం సునిశితబుద్ధితో, సమతూకంగా ఆలోచించి వార్తలు వ్రాయవుంటుందని ఇక్కడ జరిగిన ఒక గోష్ఠిలో పలువురు పత్రికావిలేఖరులు అభిప్రాయపడ్డారు.

రాజధానిలో ప్రెస్ అసోసియేషన్ యొక్క రజతోత్సవ సందర్భములో కామన్‌వెల్త్ పోస్టు ఢిల్లీ విలేఖరి హారిసన్ మాట్లాడుతూ ప్రభుత్వము తన రహస్యాలను కాపాడుకోవటం దాని విధిఅని, కాని ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే రహస్యాన్ని భేదించి బయటపెట్టడం పత్రికా విలేఖరుని బాధ్యతఅని వక్కాణించారు.

ప్రకటన

1956 కంపెనీల చట్టం లోని 25 వ సెక్షన్‌కు అనుగుణంగా యీ క్రింది పేరుతో లైసెన్సు యివ్వవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్టు నోటీసు యివ్వడమైనది.

అముదాలపల్లి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, అముదాలపల్లి, మెట్టపల్లి, పోస్టు, వరంగల్ జిల్లా.

పై అసోసియేషన్ పరిమితమైన బాధ్యతలో "లిమిటెడ్" అనే పదం లేదా దాని పేరుకు "ప్రయివేట్ లిమిటెడ్" అని చేర్చకుండా కంపెనీగా నమోదు అవుతుంది.

ఈ దిగువ పేర్కొన్న ముఖ్య లక్ష్యాలతో కంపెనీలు కృషిచేస్తాయి. 1. సోషలిస్టు సరళి సమాజాన్ని స్థాపించాలనే అనక్తిని ప్రోత్సహించడానికి ఆ ప్రాంతంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రచారానికి ప్రత్యేక ప్రాముఖ్యాన్నిస్తూ సర్వోదయ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి మరియు ఖాదీ గ్రామీణ పరిశ్రమలను భారీ యెత్తున అభివృద్ధిపరచి నిర్వహించడం ద్వారా ఆర్థిక జీవనాన్ని మెరుగు పరచుకోవడానికి సమాన అవకాశాలు కలుగజేయటం

2. ప్రస్తావన గల కంపెనీ యొక్క అసోసియేషన్ మెమొరాండం నిబంధనల నకలునుపై పేర్కొన్న వారి చిరునామా వద్ద చూడవచ్చును.

3. ఏ వ్యక్తి ఫర్మ, కంపెనీ లేదా కార్పొరేషన్ వారికి యీ దరఖాస్తు విషయంలో అభ్యంతరాలు వుంటే, తమ అభ్యంతరాలను యీ నోటీసు ప్రచురించినది లగాయతు 30 రోజులలోగా ప్రభుత్వం వారికి తెలియజేయవలసిందిగా ఈ నోటీసు మూలముగా తెలియజేయడమైనది. అభ్యంతరాలను డిప్యూటీ సెక్రటరీ, ప్రభుత్వ పరిశ్రమల శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ చిరునామాకు ఉత్తరం ద్వారా తెలియపర్చాలి.

ఇట్లు

టి. మొండయ్య

ప్రెసిడెంట్

తేది: 10-5-65.

ప్రకటన

వాక్లయింట్ శ్రీరామచంద్రరావు హైదరాబాద్ జిల్లా వార్డు నెం. 8-8, యూసఫ్‌గూడలో గల 288-88 చ. గజముల స్థలమును కొనుటకై శ్రీ తోట నరసయ్య కుమారుడు శ్రీ తోట సుబ్బారావుతో అగ్రిమెంటు కుదుర్చుకొని యున్నాడు.

కావున పైన పేర్కొన్న స్థలమునకు ఎవరికైన ఏవిధమైన అభ్యంతరము ఉన్న యెడల అట్టి వాటిని ఈ ప్రకటన తేది నుండి వారము రోజుల లోపు దిగువ సంతకముచేసిన వారికి అందజేయవలెను. గడువులోపు ఏవిధమైన అభ్యంతరములు రాని యెడల అమ్మకము రిజిష్టరీ పూర్తి చేయబడును తదువరి ఎట్టి ఆక్షేపణ చెల్లనేరదు.

ఎం. జయరామ్ నాయుడు,

బి. ఎ. ఎల్. ఎల్. బి. అడ్వొకేట్

4-1-299 గ్రౌండ్ ఫ్లోర్

10-5-1965 హైదరాబాద్

A A.

సెంట్రల్ రైల్వే టైమ్‌టేబిల్ మార్పు

సెంట్రల్ రైల్వే టైమ్‌టేబిల్ 1-10-1965 నుండి మార్పు చేయబడును. రైళ్ళ వేళలలోను జంక్షన్ స్టేషన్ల వద్ద కనెక్షన్ల మార్పుల కొరకు ప్రజల నుండి సలహాలు కోరబడుచున్నవి. పరిశీలనా సౌకర్యమునకై యివ్వబడే సలహాలవెంట తగినన్ని కారణములు కూడా చూపించవలెను. సలహాలు చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. మరియు సంబంధిత డివిజనల్, డివిజనల్ సూపరింటెండెంట్స్‌కు 25-5-65 వరకు అందజేయవలెను ఉత్తరములు/కవర్లపైన "రైళ్ళ వేళల సలహాలు" అని పేర్కొనవలెను.

సికింద్రాబాద్ ప్రాంతములలోని సబర్బన్ రైళ్ళకు సంబంధించిన సలహాలు డివిజనల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ అడ్రసుకు పంపవలెను.

ప్రకటన

పూనా యూనివర్సిటీలో మరాఠీ చదువుటకు 25 సం॥ లోపు వయస్సు వుండి మరాఠీ లేక హిందీ భాషలో ప్రాధాన్యంగా ఎమ్. ఎ. యోగ్యతలతో పాసైన వుండినవారు 12 మాసములు గడువుకు నెలకు రు. 250/- స్కాలర్‌షిప్ కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

సర్టిఫికేటులపైన (ఆకాడమీ కార్యాలయంలో లభించే దరఖాస్తులు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి కార్యాలయము తిలక్‌రోడ్-హైదరాబాద్-1 కు 31-5-1965 లోపు అందజేయవలెను.

జమహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్

రామంతపూర్, హైదరాబాద్-13 అం. ప్ర.

దిగువ సదాహరించిన పదవులలో నియామకములకు దరఖాస్తులు 1-6-1965 వరకు ప్రిన్సిపాల్‌కు అందజేయవలెను.

I. మెకానికల్ ఇంజనీరింగ్ శాఖపోస్ట్ (ఒక పదవి)

వేతనపు స్కేలు: 600-1000 మరియు రు 65/- కరువుభత్యం.

II. లెక్చరర్స్ (మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్ శాఖలలో ప్రతిదానిలో ఒక పదవి)

వేతనపుస్కేలు రు. 350-850 మరియు రు 65/- కరువుభత్యం.

III. వర్క్‌షాప్ సూపరింటెండెంట్:

వేతనపుస్కేలు: రు. 350-850 మరియు రు. 65/- కరువుభత్యం.

విద్యాయోగ్యతలు:

1 వ పదవికి రెండు సంవత్సరముల అనుభవం బోధనలోగలిగి వృత్తిలో 5సంవత్సరముల అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్‌లో కనీసం 2 వ తరగతి డిగ్రీ కలిగియుండాలి.

2 వ పదవికి రెండు సంవత్సరముల వృత్తి అనుభవంతో సంబంధిత ఇంజనీరింగ్‌లో కనీసం 2 వ తరగతి డిగ్రీ.

3 వ పదవికి 5 సంవత్సరముల వర్క్‌షాప్ అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక డిప్లమా.

మొదటి తరగతి డిగ్రీ లేక ఎమ్. ఇ. ఎస్. ల విషయంలో అనుభవం నిబంధన సడలింపబడును. ఉత్తములైన అభ్యర్థులకు ఉన్నతవేతనపు ప్రారంభం వుండును.

అభ్యర్థులు తమ స్వంతఖర్చుపై ఇంటర్‌వ్యూకు స్టాఫ్ సెలక్షన్ కమిటీ ముందు హాజరు కావలెను.

ప్రిన్సిపాల్

నేడే చూడండి!

హైదరాబాద్ మూవీస్

కీలుబొమ్మలు

దర్శకత్వం: సి.యస్ రావు నిర్మాత: పి గంగాధరరావు

సాగర్ ప్యారడైజ్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

— వాణి రిలీజ్.

Edited Printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press Hyderabad (A.)